ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, డిసెంబర్ 18, 2025 | సంపుటి - 22 | సంచిక 86 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు



- స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం
- తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

హైదరాబాద్, డిసెంబర్ 17(నినాదం):

ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితి లోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు.

2

### స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

## ఆపరేషన్ సిందూర్ దుమారం

- పృధ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు
- క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన

ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు.




6

## రాజధాని కాలుష్యంపై ఆందోళన

50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది.



## రామగుండంలో వనరుల దొంగలు

- లక్షల విలువైన ఇసుక అక్రమ రవాణ
- పట్టుబడ్డ రెండు ట్రాక్టర్లు
- గోదావరి సాక్షిగా సర్కారు సొత్తు గండి
- అధికారుల నిర్లక్ష్యంపై పలువురి ఆగ్రహం

గోదావరిఖని,డిసెంబరు 17(నినాదం):

పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతం పకృతి దోపిడీకి కేంద్రంగా మారింది. సహజవనరులైన ఇసుక,బూడిద,నల్ల మట్టీ మొదలగు సంపదను ఇక్కడి అక్రమార్కులు యధేచ్చగా పట్ట పగలే చెరబడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏకంగా గోదావరినే చెరబడుతూ ఇసుక దొంగలు అధికారులకు దొరికిపోయారు.



### ఇదీ సంగతి..

గోదావరిఖని పట్టణ గోదావరితీరంలో ఇసుక మాఫియా బరితెగించింది.పట్టపగలే పదులకొద్దీ ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇలా పెద్దమొత్తంలో ఎత్తుకెళ్లిన ఇసుకను గోదావరిఖనిలోని కొన్ని చోట్ల డంపులను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో సమాచారమందుకున్న స్థానిక రెవెన్యూ అధికారులు బుధవారం దందా జరుగుతున్న చోటికి రైడింగ్ కు వెళ్లగా, అక్రమార్కులు తమ కాళ్లకు బుద్ధిచెప్పారు.కాగా పారిపోగా మిగిలిన రెండు ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. అందరూ చూస్తుండగానే ఇంత ధర్జాగా ఈ దందా సాగుతుండటం వెనుక మతలబేంటని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓవైపు ఖజానాలో రూపాయిలేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నా, పెద్ద మొత్తంలో దొంగల పాలవుతున్న సర్కారు సొత్తును అధికారులు ఆపకపోవటం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రామగుండం సి పి అయినా ఈ మాఫియాపై దృష్టి సారించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు:

- ఎమ్మార్వో శ్రీపాద ఈశ్వర్

గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం అందడంతో ఆర్ఐను ఘటన స్థలానికి పంపించాం. తనిఖీల్లో రెండు ఇసుక ట్రాక్టర్లు అక్రమం గా ఇసుక తరలిస్తున్నట్లు వారు గుర్తించా రు.ఎక్కడికి ఇసుక తరలిస్తున్నారని ప్రశ్నించగా, వారినుండి సరైన సమా ధానం రాకకపోవడంతో వాటిని సీజ్ చేసాం. అక్రమ ఇసుక రవాణాపై నిఘా కొనసాగుతోంది, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

## ముగిసిన పంచాయతీ ఎన్నికలు

మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీనిచ్చిన బీఆర్ఎస్

### మూడో విడతలో పలు చోట్ల స్వల్ప ఘర్షణలు

### ఉదయం నుంచే క్యూలో నిలబడ్డ ఓటర్లు

హైదరాబాద్,డిసెంబర్17(నినాదం):

తెలంగాణలో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు.





## 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

2

### 20నుంచి 22కు వాయిదా వేసిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్17(నినాదం):

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడిరది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండిరది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది.



## గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన

ఖమ్మం, నినాదం:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన. అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ... గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

- గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం
- తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు

6

సిద్దిపేట,డిసెంబర్17(నినాదం):

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మ తిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిరదని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి



- ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సీఎం

హైదరాబాద్,డిసెంబర్ 17(నినాదం):

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు.

2

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



న్యూఢిల్లీ,డిసెంబర్17(నినాదం):

భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్ ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

2

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

- సింహాల గడ్డపై అడుగిడడం.. సొంత గడ్డపై ఉన్నట్లుంది
- ఇథియోపియా పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు.140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదర భావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

- 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల
- లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన




5

## కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి

- ప్రాయోజిత పథకాల్లో వెనకబాటు సరికాదు
- నిధులను సకాలంలో వినియోగించాలి
- అధికారులు, మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అన్నారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్స్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజర వుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్ర మాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## మాయ చేస్తోన్న బంగారం...వెండి

**అనూహ్యంగా ధరల్లో భారీ పెరుగుదల**

న్యూఢిల్లీ : బంగారం, వెండి ధరల ర్యాలీ మళ్లీ మొదలైంది. మంగళవారం కాస్తంత తగ్గినట్టు అనిపించిన బంగారం, వెండి ధరలు బుధవారం ట్రేడిరగ్ ప్రారంభం కాగానే ఆకాశాన్ని తాకాయి. పేదల బంగారంగా పేరుపడ్డ వెండి ధర వేగంగా పెరగడం చూసి జనాలు హడలిపోతున్నారు. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 11.00 గంటలకు భారత్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,510కు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఇది రూ.650 అధికం. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.600 మేర పెరిగి 1,23,300కు చేరుకుంది. వెండి ధర మాత్రం సామాన్యులను హడలెత్తించే స్థాయిలో పెరిగింది. ట్రేడిరగ్ మొదలైన గంటల వ్యవధిలోనే ఏకంగా రూ.8900 మేర పెరిగి రూ.2,08,000కు చేరుకుంది. చెన్నైలో 24 క్యారెట్ పసిడి (10 గ్రాములు) ధర గరిష్ఠంగా రూ.1,35,280కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,24,000గా హైదరాబాద్, విజయవాడల్లో రూ.1,23,300గా ఉంది. కిలో వెండి ధర చెన్నైలో అత్యధికంగా రూ.2,22,000కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ధర ఇదే రేంజ్‌లో కొనసాగుతోంది. బుధవారం ట్రేడిరగ్‌లో ఇప్పటివరకూ బంగారం ధరలు అర శాతం మేర పెరగ్గా వెండి ఏకంగా 4 శాతం మేర పెరిగిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నిరుద్యోగిత పెరుగుతుండటంతో ఫెడ్ రేట్ కోత మళ్లీ ఉంటుందన్న అంచనాలు, ఇతర సానుకూల భౌగోళిక రాజకీయ అంశాలు ధరలకు రెక్కలొచ్చేలా చేశాయి.

## కాంగ్రెస్‌కు అనుకూలంగా పోలీసులు తీరు

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత**

**కుటుంబ సభ్యులుతో కలసి ఓటేసిన మాజీమంత్రి**

మెదక్ :

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తూ బీఆర్ఎస్ మద్దతుదారుల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం స్థానిక ఎన్నికల సందర్భంగా స్వగ్రామమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయక పోగా.. గ్రామాల్లో ఓటర్లను మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమైన చర్యగా ఆమె విమర్శించారు. పోలీసులు గత రెండు మూడు రోజులుగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త ఇంట్లోకి చొరబడి కొట్టడం అమానుషమని అన్నారు.అలాగే కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ మాజీ జడ్పిటిసి ఇంట్లో లిక్కర్ అమ్ముతున్నారంటూ హడావుడి చేయడం రాజకీయ కక్షతో చేసిన చర్యగా ఆరోపించారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిన్న రాత్రి పోలీసుల పహారాలోనే డబ్బులు తీసుకువచ్చి లైట్లు ఆపేసి కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారని ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలకు పోలీసులు మౌనసాక్షిగా ఉండటం ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు.ఈ ఘటనలపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి రోలడెక్కి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, కుంట లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## 8 నెలలుగా కాలువ మరమ్మత్తులపై నిర్లక్ష్యం

**ఫ్లెక్సీతో నిరనస తెలుపుతున్న కాంప్లెక్స్ వ్యాపారులు**

నిజామాబాద్ :

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉరి వేసుకున్న నిజామాబాద్ అభివృద్ధి పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కలకలం రేపింది. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న లలిత కాంప్లెక్స్ షాప్ రెండర్స్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ జిల్లాలో చర్చకు దారి తీసింది. మురికి కాలువ మరమ్మతుల కోసం మున్సిపాల్ సిబ్బంది గత 8 నెలల క్రితం జేసీబీ ద్వారా పనులు చేపట్టి ఇప్పటివరకు దాన్ని పూడ్చలేదని, ఈ సందర్భంగా మురికి కాలువను సరి చేయమని లలిత కాంప్లెక్స్ షాప్ రెంటల్స్ అందరూ కలిసి మున్సిపాలిటీ సిబ్బందికి ,ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశారు. అయినప్పటికి ఎటువంటి స్పందన రాలేదని మురికి కాలువ నుండి వచ్చే దుర్వాసన, విపరీతంగా పెరుగుతున్న దోమల ద్వారా కాంప్లెక్స్ వాళ్లందరూ అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయని తమ సమస్యను పరిష్కరించే నాథుడే కరువాయాలని కాంప్లెక్స్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్ పక్కనే ఉన్ మురికి కాలువను చూసుకుంటూ ఎన్నోసార్లు ప్రయాణం చేసిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, ఎంపీలకు సమస్య దృష్టికి రావడం లేదని, సమస్య తీరడం లేదు అని ఫ్లెక్సీలో పేర్కొన్నారు. కాగా, ఫ్లెక్సీలు చూసిన వారంతా సమస్య ఈ ఒక్క ప్రాంతంలో మాత్రమే కాదని నగరం మొత్తం మురికి రోడ్ల పైన గుంతలు, ఎత్తు పెరిగిన మాన్ హోల్స్ తో పట్టణంలో ప్రతి చోట సమస్యలు ఎదురవుతున్నాయని, పట్టించుకునే వారే లేరని చర్చించుకోవడం గమనార్హం.

## మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం

**ఒకరు మృతి..తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలు**

హైదరాబాద్ : నగరంలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఒకరు మరణించగా, తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు.బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వేదంగా దూసుకొచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి దుర్గానగర్ వద్ద ఓ షెడ్డులోకి దూసుకెళ్లిది. దీంతో అందులో నిద్రిస్తున్న వారిపైనుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో దీపక్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తండ్రి ప్రభుమహరాజ్ (60), సత్తునాథ్ (27) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు



**మొదటిపేజీ తరువాయి**

దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

**స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం**

ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

# 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం



**మొదటిపేజీ తరువాయి**

డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీ రాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

### ముగిసిన పంచాయితీ ఎన్నికలు

కాగా, మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా కొనసాగాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. పోలింగ్ బూత్‌లో ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ పోలింగ్ ఏజెంట్లపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారు దాడికి పాల్పడ్డారు. తమకు ఓట్లు వేయాలంటూ కాంగ్రెస్ ఏజెంట్లు పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తుండటంతో బీఆర్ఎస్ ఏజెంట్లు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. దీంతో నలుగురు గాయపడ్డారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్‌పూర్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో సర్పంచ్ అభ్యర్థి సహా పలువురు గాయపడ్డారు.పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకు కూర్చున్నారు. ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన సొంత గ్రామం దోమ మండలంలోని శివారెడ్డిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే మొదటి రెండు దశల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో ఓటమిని ఎదురుచూశారు. అలా తనకు కూడా కావొద్దని అనుకున్నారో ఏమో.. ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చి వేసుకుని కూర్చుకున్నారు. ఓటేయడానికి వెళ్లే వారిని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలంటూ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల నియమావలికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రం వద్ద కూర్చున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. సొంత ఊరిలో ఓడిపోతే పరువుపోతుందనే ఉద్దేశంతోనే ఆయన ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది

**రెండేళ్లలోనే ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత**

**గెలిచిన సర్పంచ్‌ల సన్మానంలో**

**మాజీమంత్రి శ్రీనివాసగౌడ్**

**మహబూబ్‌నగర్, నినాదం:**

రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవలేదన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యే సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలుపొందిన గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ఆ ఊర్లోకి ఎమ్మెల్యేలు అడుగు పెట్టగలరా? అంటూ ప్రశ్నించారు. ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ సత్తా చాటాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలబెట్టి కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లాకు రెండేళ్లలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ పెదవి విరిచారు. మన జిల్లాకు అన్నం పెట్టేది పాలమూరు ` రంగారెడ్డి ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్టును నిలిపేశావరంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు.ఈ సన్మాన సభకు భారీ ఎత్తున కేడర్ రావడం బట్టి చూస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందనడానికి ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు వచ్చిన క్యాడర్‌ను చూస్తే.. తన కడుపు నిండిపోయిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి పాలైన అభ్యర్థులు ఎవ్వరూ బాధపడ వద్దంటూ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీరే సర్పంచ్‌లుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరు సంతోషంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటే.. జిల్లాలోని మొత్తం 12 స్థానాలను నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని గుర్తు చేశారు. కానీ ఈ జిల్లాకు సీఎం రేవంత్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు ` రంగారెడ్డి ప్రాజెక్ట్ ముందుకు కదలడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పని చేసినట్టుగానే అసెంబ్లీ ఎన్నికల్లో పని చేయాల్సి ఉందంటూ కేడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేద్దామని పార్టీ నేతలకు ఆయన సూచించారు.

### రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

**ఓటేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

మహబూబ్‌నగర్ : అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన బీఆర్ఎస్ అభ్యర్థులు తెగించి కోట్లాడుతున్నారని, మూడో విడతలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. రెండేళ్లుగా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేల సొంత గ్రామంలో కాంగ్రెస్ ఓటమి పాలవుతుండడంతో కాంగ్రెస్ సర్పంచును గెలిపిస్తేనే నిధులు మంజూరు చేస్తామని అనేక చోట్ల ఎమ్మెల్యేలు ఓటమితో ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.ఎమ్మెల్యే నియోజకవర్గంలో అందరికీ ప్రజా ప్రతినిధిగా ఉంటారని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రజలను సమానంగా చూడాలన్నారు. సీఎం జిల్లా నుంచి ఉన్నప్పటికీ ఆశించినంత అభివృద్ధి జరగడం లేదని ఆరోపించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని వెల్లడించారు.

## జర్మనీలో రాహుల్ పర్యటన

**మ్యూనిచ్‌లో బిండబ్ల్యూ ప్లాంట్ సందర్శప**

**తయారీరంగం బలోపేతంపై**

**దృష్టి పెట్టాలని సూచన**

బెర్లిన : జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పు పట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.హుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడిరది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపిసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడిరది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

# ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్`జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ధి పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

### మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరపున ఈ గౌరవాన్ని చేతులు జోడిరచి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.



IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE. R.R.DISTRICT. AT: HAYATHNAGAR

O.S.NO.1094 OF 2025.
Between:
Ishrath Sultana & others ...Plaintiffs
AND
Kayala Prabhakar Reddy & others ... Defendants

To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the legal heirs of Smt.Iqbal Banu @ Iqbal Bano, who died on 19-8-2016. The above suit is posted to 23-01-2026. You are hereby summoned to appear before the Hon'ble Court on 23-01-2026, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of the Open land bearing Plot No. 221, admeasuring 200 Sq.yds., or 167 Sq.Mtrs., in Sy.Nos.657, 658, 659 & 660, situated at Pedda Amberpet Village, erstwhile Hayath nagar Revenue Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by:-

NORTH : Plot No.222
SOUTH : Plot No.220
EAST : Road
WEST : Plot No.246

(BY ORDER OF THE COURT)
Hayathnagar.
M/s.HEMANTH PRAVEEN KUMAR
Dt:17-12-2025
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.



NOTICE
IN THE COURT OF THE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE RANGA REDDY DISTRICT AT: L B NAGAR
(In the matter of Master Kona Ankit Reddy minor son of K. Vishnuvardhan Reddy) GWOP No. 79 OF 2025

BETWEEN:
K. Vishnuvardhan Reddy ... Petitioner
AND
All concerned ... Respondents

To,
All concerned ... Respondents

Please take notice that the petitioner namely K. Vishnuvardhan Reddy has filed the above GWOP No.79/2025 under section 8 (1 & 2) of Hindu Minority and Guardianship Act on the file of Hon'ble Principal District and Sessions Judge, Ranga Reddy district to appoint the petitioner as guardian of minor Kona Ankith Reddy son of K. Vishunvardhan Reddy and permit him to sell his petition schedule property No.1 and 1/3 share in the petition schedule property No.2.
The matter stands posted to 06.01.2026 at 1030 hours A.M. for appearance of any person or persons through their advocate put forward their objections if any failing which they would be set exparte and matter would de decided on merits as per records.

PETITION SCHEDULE PROPERTY No.1

All that open Plot No.497 admeasuring 200 square yards or its equivalent to 167.23 square meters in Survey Nos. 229, 230, 232, 233, 234, 235, 237, 243, 263 and 264 in Tollywood Gardens situated at Anajpur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District bounded by:

North: Plot No.498
South: Plot No.496
East: Plot No.504
West: 33' Wide Road

PETITION SCHEDULE PROPERTY No.2

All that 1/3 share open Plot No.505 admeasuring 400 square yards or its equivalent to 167.23 square meters in Survey Nos.229, 230, 232, 233, 234, 235, 237, 243, 263 and 264 in Tolly wood. Gardens situated at Anajpur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District bounded by:-

North: Plot No.504
South: 33' Wide Road
East: 50' Wide Road
West: Plot No.495

By order of the Court
G.Narasimha Advocate
Counsel for the Petitioner


# పైసలు పాయె..
# ఫలితం లేకపోయే!

**వదిలిందెంత? వచ్చిందెంత?**

**పంచాయతీ ఎన్నికల ఫలితాలపై పరాజితుల పోస్టుమార్టం ..**

**నమ్మకంగా వంచించారని ఆవేదన..**



**కోదాడ/నినాదం:** ఎలాగైనా పంచాయతీ ఎన్నికల్లో గట్టెక్కుతామనే అతి విశ్వాసంతో రెండో విడతలో పోటీకి దిగిన పలువురు ఓటమితో డీలాపడ్డారు. ప్రజల్లో తమకు మంచి గుర్తింపు ఉందని, ఇది ఓట్లు తెచ్చిపెడుతుందని, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల మద్దతు ఉంటే ఇక విజయం నల్లేరుపై నడకే అని భావించిన పలువురు ఓటమితో భంగపడ్డారు. ఆయా పార్టీల్లోని సర్పంచ్ అభ్యర్థులు తమ ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారు. మంచి ఫాలోయింగ్ ఉందని భావించి ఎన్నికల బరిలోకి దిగి పలువురు చిత్తుగా ఓడిపోయారు.తాము చేసిన పనులను చూసి తిరిగి ప్రజలు పట్టం కడతారని భావించి పలువురు తాజా మాజీ సర్పంచ్, తాజామాజీ ఎంపీటీసీలు ఎన్నికల్లో పోటీకి దిగినా వారిని ప్రజలు ఆదరించలేదు. దీంతో వారు నిరాశకు గురికాక తప్పలేదు. ఓటమిపాలైన వారు తీవ్ర మనోవేదకు గురయ్యారు. ఎన్నికల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టిన పైసా పాయే, ఓటమి పాలవడంతో పరువు కూడాపాయే అని పలువురు వాపోతున్నారు.

**నమ్మకంగా వంచించారంటూ ఆవేదన...**

ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందుకెళ్లిన అభ్యర్థులు పరాజయ భారంతో చేసిన ఖర్చులు లెక్కలేస్తున్నారు. కుల సంఘాల వారీగా ఓటర్లకు పంపిణీ చేసిన డబ్బు ఓట్లను రాల్చడం ఏమైందనే ఆవేదనకు లోనవుతున్నారు. ఓటుకు రూ.500 నుంచి 3 వేల వరకు పంపిణీ చేశారు. ఇంకా కుల సంఘాలకు, యువజన సంఘాలకు, స్నేహితులకు మందు పార్టీలు అదనం. మహిళా ఓటర్లకు చీరల పంపిణీ, వెండి ఆభరణాలు, చికెన్, మటన్, లు, మిక్సీలు దేవుడి లడ్డూలను పంపిణీ చేసిన అభ్యర్థుల గెలుపు అంచుల వరకు వెళ్లి ఓడిపోవడంతో అవాక్కయ్యారు. నమ్మకంగా వంచించారంటూ కోవర్టు రాజకీయాలు చేసిన వారిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

**ఓట్ల ఖరీదు రూ.50 కోట్లు!**

కోదాడ నియోజకవర్గంలో తొలి విడతలో జరిగిన ఎన్నికల్లో దాదాపు రూ.50 కోట్ల వరకు అభ్యర్థులు ఖర్చుపెట్టారు. అనంతగిరి మండలంలో దాదాపు రూ 10 కోట్లకు పైగా డబ్బు ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. గ్రామాల్లో పక్షం రోజులుగా సగటున ఒక్కో అభ్యర్థి రూ 5 లక్షల నుంచి 20 లక్షల వరకు అనధికారికంగా ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. ఒక్కో ఊరిలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు కలిపి సగటున రూ. 35 లక్షల వరకు ఖర్చు చేశారు. పెద్ద గ్రామాలలో ఈ వ్యయం పెరిగింది. ఈ లెక్కన ఒక్క ఓటు ఖర్చు సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు రూ 3వేలకు మాత్రమే చేసినట్టు తెలుస్తుంది. ఖర్చు చేసిన డబ్బులకు గౌరవప్రదమైన ఓట్లు రాకపోయేవని ఓడిపోయిన అభ్యర్థులు కన్నీరు పెడుతున్నారు. విజయం సాధించిన అభ్యర్థులు లెక్కల జోలికి వెళ్లకుండా విజయోత్సవాలలో ఉన్నారు.

**అప్పులు చేసి మరీ పోటీ చేసినా..**

పలువురు సర్పంచ్ పదవిపై ఆశతో ఎన్నికల్లో మనో వేదనలో ఓటమి పాలైన అభ్యర్థులు లక్షలు ఖర్చు పెట్టినా తప్పని ఓటమి ప్రజలు ఎందుకు ఆదరించలేదని ఆరా ఎలాగైనా పోటీ చేయాలనే ఉద్దేశంతో అప్పులు చేసి మరీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయినా ప్రజలు ఆదరించలేదు. దీంతో ఇటు పదవి రాకుండా పోగా, అటు అప్పుల పాలయ్యారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో దారిలేక అయోమయంలో ఉన్నారు.

**డబ్బు ఖర్చుపెట్టకున్నా వరించిన విజయం**

పలువురు అభ్యర్థులు ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టకున్నా ప్రజలు ఆదరించడంతో విజయం సాధించారు. పదవి దక్కాలన్నా డబ్బే ముఖ్యం అనేది నిజం కాదని పలువురు అభ్యర్థుల విజయం తేల్చేసింది. నమ్మకంగా ఉన్నవారినే ఓటర్లు ఆదరిస్తారనేది వీరు సాధించిన విజయమే నిదర్శనం. రిజర్వుడు స్థానాల్లో అయితే ఎక్కువ సంఖ్యలో పేదలే ఎన్నికల్లో పోటీ చేశారు. అనంతగిరి మండలంలోని ఓ గ్రామంలో తక్కువ ఖర్చుతోటే అభ్యర్థి మేజర్ గ్రామపంచాయతీని కైవసం చేసుకున్నాడు.

**ఓడినవారు ఎంపీటీసీ పదవిపై గురి**

సర్పంచ్ పదవులకు ఓటమిపాలైన వారు వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి దిగాలని యోచిస్తున్నారు. ప్రజలు తమపై సానుభూతి చూపుతారనే నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే ప్రజల వైపు నుంచి తమకు హామీలు వస్తున్నట్లు ఓటమి పాలైన వారు పేర్కొంటున్నారు. ఓటమితో నేర్చుకున్న గుణపాఠం ఒక అనుభవ మంటున్నారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారో వేచి చూడాల్సిందే.

## ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై
# కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17 (నినాదం):** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎం జి ఎన్ ఈ జి ఎస్) పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సూరారం కాలనీ బస్‌స్టాప్ పరిధిలోని మహాత్మా గాంధీ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ పేరు మీద ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని పేరుమార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనం అన్నారు. పేరు మార్చడమే కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలు 100 నుంచి 200కి పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి" అని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగి రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, హరి కిరణ్, కరణ్, గఫ్ఫార్, రాంచందర్, రాజు హరి,నరేందర్, యూసఫ్, హేమ తులసి, శైలజ, రేఖ , ప్రసన్న, అర్చన, రమ్య, సంతోషి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఎండి జాకీర్, నరేందర్ రెడ్డి, నర్సింహా , చందు, బుచ్చి రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారికి
# సన్మానం



**చేవెళ్ల, డిసెంబర్ 17( నినాదం):** చేవెళ్ల మండల పరిధిలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో గుండాల గ్రామ సర్పంచ్‌గా నక్క బుచ్చిరెడ్డి, 7వ వార్డు సభ్యుడిగా తలారి యాదయ్య (రాజు) ఘన విజయం సాధించిన నేపథ్యంలో వారిని చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి టీం సభ్యులు యాసీన్, విష్ణు, మోసిన్, శ్రీనాథ్ రెడ్డి, జాహేద్‌లు పాల్గొని శాల్వాలు కప్పి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన సదుపాయాల విస్తరణ, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా గొల్లపల్లి సర్పంచ్‌గా లొంక శ్రీనివాస్ గౌడ్, ఖానాపూర్ సర్పంచ్‌గా సింధూర వెంకటేష్, మిర్జాగూడ సర్పంచ్‌గా సుష్మ మల్లేష్, ఆలూరు సర్పంచ్‌గా భాగ్య శేఖర్ గౌడ్, హస్తేపూర్ సర్పంచ్‌గా జ్యోతి భూపాల్‌లను కూడా శాల్వాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ...the name you can BANK upon!
SAMB, చెన్నై, 4వ అంతస్తు, PNB టవర్స్ నెం.46-49, రోయపెట్ హై స్కూల్ రోడ్, Ch-14.
మెయిల్: zs8341@pnb.co.in, ఫోన్: 044-28112261-90

**స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ & క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి తేది.20.05.2024 న దిగువ తెలిపిన రుణగ్రహీతల యొక్క రుణగ్రహీతలు/ తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు మరియు తదుపరిగా డిఫాల్ట్‌ను కొనసాగించినందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులను తేది.25.08.2025న లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు.
ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని దిగువ తెలిపిన రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల నుండి పంజాబ్ నేషనల్ బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయి మొత్తం రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు పైసలు నలభై ఐదు మాత్రమే) పూర్తి చెల్లింపు వరకు తేది.01.05.2024 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పైన తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే పద్ధతిపై తేది.07.01.2026న విక్రయించబడును.
రుణగ్రహీత/(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు).
రుణగ్రహీత/ తనఖాదారు/ ప్రమోటర్లు :
1. మెస్సర్స్ గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.6-బి, టిడిపి కార్యాలయం ప్రక్కన, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
2. శ్రీ టి.వి.సంజీవ్ కుమార్ రెడ్డి, తండ్రి. శ్రీ టి.సుబ్బిరామిరెడ్డి, ఇం.నెం.8-2-331/2/ఎ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
3. శ్రీమతి టి.ఇందిరారెడ్డి, భర్త. శ్రీ టి.సుబ్బిరామిరెడ్డి, డైరెక్టర్ - రాజీవ్ రిలేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్. ఇం.నెం.6-3-249/5/ఎ, రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
4. శ్రీమతి టి.సరితారెడ్డి, భర్త. శ్రీ టి.వి.సందీప్ కుమార్ రెడ్డి, ఇం.నెం.8-2-331/2/ఎ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
5. శ్రీ పూర్ణచంద్ర రావు పోపూరి, డైరెక్టర్ - రాజీవ్ రిలేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్. డోర్ నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
6. మెస్సర్స్ రాజీవ్ రిలేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బి-1, టిఎస్ఆర్ టవర్స్, డోర్ నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
7. మెస్సర్స్ శివదేవి అర్బన్ ప్రొప్రైటర్స్ లిమిటెడ్, బి-1, టిఎస్ఆర్ టవర్స్, డోర్ నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
8. మెస్సర్స్ శివదేవి అర్బన్ ప్రొప్రైటర్స్ లిమిటెడ్, నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
9. మెస్సర్స్ శివదేవి అర్బన్ ప్రొప్రైటర్స్ లిమిటెడ్, ఇం.నెం.6-3-249/5/ఎ, రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.

**తనఖాపెట్టిన ఆస్తి వివరణ**

1. దిగువ తెలిపిన ఆస్తులు (క్ర.సం. 1 నుండి 31) 4 ఎకరాలు 38 గుంటల విస్తీర్ణంలో చట్టనపల్లి గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద కలదు. **లాట్-1**

| క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో | క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 464/e | 0 | 5 | 17 | 481/ruu | 0 | 6 |
| 2 | 465/e | 0 | 25 | 18 | 486 | 0 | 8 |
| 3 | 466/e | 0 | 2 | 19 | 486 | 0 | 8 |
| 4 | 481/e | 0 | 9 | 20 | 487 | 0 | 4 |
| 5 | 482/e | 0 | 2 | 21 | 487/ru | 0 | 6 |
| 6 | 488/e | 0 | 9 | 22 | 488/ru | 0 | 6 |
| 7 | 486 | 0 | 8 | 23 | 493/E | 0 | 1 |
| 8 | 488 | 0 | 6 | 24 | 481/u | 0 | 7 |
| 9 | 487/uu | 0 | 7 | 25 | 484/ee | 0 | 6 |
| 10 | 488/ru | 0 | 6 | 26 | 481/Ru | 0 | 7 |
| 11 | 493/u | 0 | 2 | 27 | 484/ee | 0 | 6 |
| 12 | 484 | 0 | 7 | 28 | 488/u | 0 | 6 |
| 13 | 487 | 0 | 4 | 29 | 493/e | 0 | 1 |
| 14 | 486/E | 0 | 9 | 30 | 481 | 0 | 7 |
| 15 | 487/Ee | 0 | 7 | 31 | 488/Ruu | 0 | 6 |
| 16 | 493 | 0 | 1 | | మొత్తం : 4 ఎకరాలు 38 గుంటలు | | |

Property ID: PUNB7DE79243693 LOT -I: Latitude & Longitude: 17.079213, 78.249982

2. దిగువ తెలిపిన ఆస్తులు (క్ర.సం. 1 నుండి 12) 6 ఎకరాలు 14 గుంటల విస్తీర్ణంలో దుశకల్ గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద కలదు. **లాట్-2**

| క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో | క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 205 | 0 | 15 | 7 | 165/U | 0 | 21 |
| 2 | 205/E | 0 | 16 | 8 | 180 | 0 | 13 |
| 3 | 180/Aa | 0 | 5 | 9 | 179 | 0 | 22 |
| 4 | 179/Aa | 0 | 7 | 10 | 345/E | 2 | 34 |
| 5 | 192 | 0 | 10 | 11 | 182/E | 0 | 10 |
| 6 | 193 | 0 | 10 | 12 | 183/Aa | 0 | 11 |
| | | | | | మొత్తం : 6 ఎకరాలు 14 గుంటలు | | |

Property ID: PUNB7DE79243693 LOT-II: Latitude & Longitude:17.073861, 78.226250

లాట్ -1 & 2
రిజర్వ్ ధర : రూ.24,15,60,000.00 బయానా : రూ.2,41,56,000.00

3. 70 ఎకరాలు మరియు 38 గుంటల విస్తీర్ణంలోని దుశకల్ గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలోని దిగువ తెలిపిన ఆస్తి (క్ర.సం. 1 నుండి 27) వద్ద ఖాళీ భూమి యావదాస్తి. **లాట్-3**

| క్ర. సం. | సర్వే నెం. | మొత్తంవిస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) | క్ర. సం. | సర్వే నెం. | మొత్తంవిస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) |
|---|---|---|---|---|---|
| 1 | 345 | 2-34 | 15 | 207/A | 10-22 |
| 2 | 346 | 2-12 | 16 | 242/A | 2-10 |
| 3 | 345/U | 2-34 | 17 | 347/15 | 0-10 |
| 4 | 347/1 | 2-33 | 18 | 137/AA | 0-07 |
| 5 | 347/2 | 1.18 | 19 | 138 | 1-16 |
| 6 | 347/3 | 0-20 | 20 | 241/AA | 1-25 |
| 7 | 347/3 | 8-22 | 21 | 210/U | 1-20 |
| 8 | 206/A | 7-31 | 22 | 346/A | 0-16 |
| 9 | 184/EE | 0-03 | 23 | 241/A | 3-11 |
| 10 | 241/AA | 1-25 | 24 | 206/EE | 3.-36 |
| 11 | 181 | 0-8 | 25 | 204/A | 3-10 |
| 12 | 208/A | 0-05 | 26 | 242/E | 3-10 |
| 13 | 120/A | 0-35 | 27 | 242/Aa | 3-09 |
| 14 | 206/AA | 3-36 | | మొత్తం : 70 ఎకరాలు 38 గుంటలు | |

Property ID: PUNB7DE79232921 LOT-III: Latitude & Longitude:17,075472, 78.241333

లాట్ -3
రిజర్వ్ ధర : రూ.114,93,90,000.00 బయానా : రూ.11,49,39,000.00

పైన తెలిపిన ఆస్తులకు ఏవైనా బ్యాంకుకు తెలిపిన రుణ భారములు : లేవు

| | |
|---|---|
| బయానా డిపాజిట్ కొరకు ఆఖరి తేది | తేది.05.01.2026 సా.5.00 గం.లకు లేదా ఆలోగా |
| అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తుల తనిఖీ | 30.12.2025 |
| ఇ-వేలం తేది మరియు సమయం | 07.01.2026 11:00 AM - 04:00 PM |
| లాట్ 1, 2 లో తెలుపబడిన ఆస్తులు విడిగా అమ్మబడవు | |
| బిడ్డు గుణాంకములు (కనీస బిడ్డు పెంపుదల విలువ) | రూ.10,00,000/- |

**SARFAESI చట్టం 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధ అమ్మకపు ప్రకటన**

**నియమ నిబంధనలు :** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును. 1) సదరు ఆస్తులను "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. 2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. 3) అమ్మకం వెబ్‌సైట్ https://www.baanknet.com వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా 07.01.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 వరకు దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు https://www.baanknet.com, & www.pnbindia.in. ను రెఫర్ చేయగలరు.

తేది.17.12.2025 అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్,
ప్రదేశము: చెన్నై SAMB, చెన్నై (సెక్యూర్డ్ క్రెడిటార్)


## భారీ మెజారిటీతో మోర్తాడ్
# సర్పంచ్‌గా గెలుపొందిన భోగ ఆనంద్

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన మోర్తాడ్ మోర్తాడ్ గ్రామ సర్పంచిగా రెండవసారి భారీ మెజార్టీతో భోగ ఆనంద్ గెలుపొందారు. గత తాజా మాజీ సర్పంచ్ గా భోగ ఆనంద్ సతీమణి బోగా ధరణి ఆనంద్ సర్పంచిగా పార్టీలకు అతీతంగా, రాజకీయాల కతీతంగా ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవడం వల్ల మోర్తాడ్ ప్రజల అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో రెండవసారి మోర్తాడ్ గ్రామ సర్పంచ్గా భారీ మెజారిటీతో గెలుపొందారు.భోగ ఆనంద్ గెలుపొందడం పట్ల అన్ని కుల సంఘాల ప్రజలు, యువ యువజన సంఘాల సభ్యులు హర్షతీరేఖాలు వ్యక్తం చేశారు.




హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, www.hindujahousingfOnanace.com / CIN U65922TN2015PLC10093

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ ఎల్ఎఎన్ నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ వర్లోల నరేష్ .....రుణగ్రహీత 2. శ్రీమతి వర్లోలే మహేశ్వరి .....సహ-రుణగ్రహీత ఇం.నెం. 7-6 పాలమాకుల, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502375. మరియు ఇం.నెం. 6-93/6 పాలమాకుల, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారత దేశం- 502375. రుణ ఖాతా నెం. AP/WGL/SDPH/A000000141 | 10/09/2025 Rs.8,43,043/- | 16.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట్ (అర్బన్) అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, సంగునూర్ మండలం, పాలమాకుల వద్ద ఉన్న 122.00 చదరపు గజాలు లేదా 102.00 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమిలో ఇం.నెం. 7-42/10 గల భూమి మరియు ఆర్.సి.సి. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పల్లె యాదయ్య ఖాళీ స్థలం, పడమర: కదారి శ్రీనివాస్ ఖాళీ స్థలం, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, దక్షిణం: బెజుగం సత్యనారాయణ ఖాళీ స్థలం | | |
| 2 | శ్రీ చింతా సురేష్ .....రుణగ్రహీత శ్రీమతి చింతా రాజేశ్వరి .....సహ-రుణగ్రహీత ఇం.నెం. 2-50/ఎ, శంకులపల్లె, జగిత్యాల, అర్బన్ జగిత్యాల, తెలంగాణ - 505529 మరియు ఇం.నెం. 2-50/1, సర్వే నెం.456, జగిత్యాల, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ-505327. రుణ ఖాతా నెం. AP/WGL/DRMM/A000000098 | 10/09/2025 Rs.28,17,489/- | 16.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- సర్వే నెం.456లో ఉన్న మరియు క్రింది విధంగా విస్తీర్ణం కలిగిన ఇంటి ఆస్తి, ఇంటి నెం.2-50/1:- విస్తీర్ణాలు - ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి పైకప్పు, ఖాళీ స్థలం, చదరపు అడుగులు - 444.38, చదరపు గజాలు - 49.38, 317.50, చదరపు మీటర్లు - 41.28, 265.47, మొత్తం విస్తీర్ణం - 366.88, 306.75, సరిహద్దులు: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఎం. గంగన్న స్థలం, ఉత్తరం: సిహెచ్. గంగారాం స్థలం, దక్షిణం: 18 అడుగుల వెడల్పు రోడ్డు. ఈ ఆస్తి తిప్పన్నపేట గ్రామం, జగిత్యాల మండలం, శంకుపల్లి ప్రాంతంలో, పూర్వపు తిప్పన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది, ఇప్పుడు జగిత్యాల మునిసిపాలిటీలో విలీనం చేయబడింది, జగిత్యాల రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ మరియు కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకి వస్తుంది. | | |
| 3 | 1. శ్రీ దువాస రామ కృష్ణ .....రుణగ్రహీత 2. శ్రీమతి దువాస వర్షికా .....సహ-రుణగ్రహీత ఇం.నెం. 1-58 మరియు 1-59, మన్నెగూడెం, మన్నెగూడెం, గ్రామీణ, మేడిపల్లె, తెలంగాణ, భారతదేశం- 505462. రుణ ఖాతా నెం. AP/WGL/DRMM/A000000058 | 10/09/2025 Rs.12,96,775/- | 16.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా పరిషత్ కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, భీమారం మండలం, మన్నెగూడెం గ్రామం వద్ద ఉన్న మొత్తం 372.21 చదరపు గజాలు (311.20 చదరపు మీటర్లకు సమానం) విస్తీర్ణం గల ఆర్‌సిసి, బెంగుళూరు టైల్డ్ & టిన్‌షెడ్ ఇల్లు (ఇంటి నెం.1-58 & 1-59) యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: రోడ్డు, పడమర: సొన్న లింగం ఇల్లు & బద్దినపల్లి అశయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: దువాస కొండయ్య ఇల్లు, అంబాటి గంగారాం ఇల్లు, దక్షిణం: సొన్న నర్సయ్య ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ మదుపు అనిల్ కుమార్ ..రుణగ్రహీత 2. శ్రీ మదుపు సత్యనారాయణ .....సహ-రుణగ్రహీత 3. శ్రీ మదుపు హరీష్ ...సహ-రుణగ్రహీత ఇంటి నెం. 7-4-201/ఎ/1 విద్యా నగర్ జగిత్యాల టీఎస్ 505327, గ్రామీణ, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505327. రుణ ఖాతా నెం. AP/KRM/VMLD/A000000034 | 10/09/2025 Rs.5,28,477/- | 16.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, జగిత్యాల మున్సిపాలిటీ పరిధి క్రింద జగిత్యాల మండలం, మోతె గ్రామ శివారున ఉన్న 205.83 చ.గ.లు లేదా 172.10 చ.మీ.ల విస్తీర్ణము, సర్వే నెం.474లో ఉన్న ఇంటి నెం. 7-4-201/ఎ/1 గల ఖాళీ ప్లాట్ భూమి యావదాస్తి. సరిహద్దులు తూర్పు: మంగేల వెంకట నారాయణ ఇల్లు మరియు స్థలం, పడమర: దారి, ఉత్తరం: ధర్మయ్య ఇల్లు, దక్షిణం: శివనూరు గంగన్న భూమి | | |
| 5 | 1. శ్రీ అందె సరేందర్ ..రుణగ్రహీత 2. శ్రీమతి చందా మనస ..సహ-రుణగ్రహీత ఇంటి నెం. 21-41, మట్టడి వాడ, రైకల్, పట్టణ, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505460. మరియు ఇంటి నెం. 10-61/2, శివాలయం వాడ, రైకల్, పట్టణ, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505460. రుణ ఖాతా నెం. AP/KRM/JGTL/A000000399 | 10/09/2025 Rs.12,27,873/- | 16.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికార పరిధిలోని రైకల్ మున్సిపాలిటీ పరిధిలోని రైకల్ టౌన్ మరియు మండలం వద్ద ఉన్న మొత్తం విస్తీర్ణం 327.115 చ.గ.లు లేదా 273.49 చ.మీ.లు మరియు 622.11 చ.అ.ల ఆర్.సి.సి పైకప్పు ప్లింత్ ఏరియా కలిగిన నెం.10-61/2 గల ఆర్.సి.సి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: తూర్పు: రాయిల్లా చిన్న నర్సయ్య స్థలం, పడమర: 18'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: మైకాల గంగాధర స్థలం, దక్షిణం: సిహెచ్. గంగారాం ఇల్లు | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 18.12.2025 (అధీకృత అధికారి)- హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
చిట్యాల-వనపర్తి (26721) - మహబూబ్‌నగర్ రీజియన్,
ఫోన్: 8341737370,
ఇ-మెయిల్: ubin0826723@unionbankofindia.bank

Ref: 26721/SARFAESIA/Demand Notice/37461697/2025-26 Date: 03.12.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి:
**దరఖాస్తుదారు: కుమారి కె శోభారాణి, తండ్రి శ్రీ కె స్వామి దాస్,** చిరునామా: ఇంటి నెం. 6-133, ప్లాట్ నెం. 165, సర్వే నెం. 94/1, 95/1, 101/1, బాలాజీ విల్లాస్, దిన్నెదేవరపాడు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518007, మొబైల్: 9052159759.
సర్/మేడమ్,
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
మీరు మా చిట్యాల-వనపర్తి బ్రాంచ్ నుండి ఈ క్రింది క్రెడిట్ సదుపాయం/లు పొందారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నీషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 13.11.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 29.11.2025 నాటికి రూ. 30,02,823.53 (రూపాయలు ముప్పై లక్షల రెండు వేల ఎనిమిది వందల ఇరవై మూడు మరిఅయు పైసలు యాభై మూడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు చార్జీలు అదనము.
పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | సదుపాయ రకము | ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది అనగా 26.11.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | 11.09.2025 నాటికి వర్తించని వడ్డీ | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|---|
| 1. | STHLR | 267230100024645 | రూ. 30,01,953.00 | రూ. 0.00 | రూ. 0.00 | రూ. 30,01,953/- |

బ్యాంకుకు చెల్లించవలసిన లేదా భవిష్యత్తులో చెల్లించవలసిన బకాయిల చెల్లింపు హామీగా మీరు 15.03.2019న పత్రాలను అమలు చేశారు మరియు క్రింద వివరించిన స్థిరాస్తిపై మా బ్యాంకుకు అనుకూలంగా తాకట్టును సృష్టించారు.
**తనఖాపెట్టిన ఆస్తి వివరణ:**
కర్నూలు (ఆర్.ఓ), జెటి. ఎస్ఆర్ఓ-2 వద్ద సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3124/2019, తేది: 15.03.2019 ప్రకారం మీకు చెందియుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం-518007, కర్నూలు జిల్లా, దిన్నెదేవరపాడు, బాలాజీ విల్లాస్, సర్వే నెంలు. 94/1,95/1 మరియు 101/1 లలో 133.33 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 165 & నివాస గృహము డోర్ నెం. 6-133 యావదాస్తి. **డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 176, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 166, **దక్షిణం:** ప్లాట్ నెం. 164.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం **రూ. 30,02,823.53 (రూపాయలు ముప్పై లక్షల రెండు వేల ఎనిమిది వందల ఇరవై మూడు మరియు పైసలు యాభై మూడు మాత్రమే)** ఒప్పందరేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తేది: 03.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం: చిట్యాల-వనపర్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## గుండాల నూతన సర్పంచ్‌గా
# కోరం సీతారాములు
### ఉప సర్పంచ్‌గా తాటి పాపారావు

**గుండాల, డిసెంబర్ 17 (నినాదం):** గుండాల మండలం లోని 11 గ్రామపంచాయతీలలో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు గుండాల పంచాయతీ కోరం సీతారాములు (న్యూ డెమోక్రసీ ), లింగగూడెం పంచాయతీ చింత వెంకటేశ్వర్లు( తుడుం దెబ్బ ), ముత్తాపురం కల్తీ రాదా( ఆదివాసి సంక్షేమ పరిషత్ ఇండిపెండెంట్ ), పడుగొని గూడెం పంచాయతీ ఈసం సంజీవరావు (కాంగ్రెస్ ), శంభునిగూడెం పంచాయతీ ఈసం సుమలత (కాంగ్రెస్), శెట్టిపల్లి పంచాయతీ ఢిల్లీ వసంతరావు (కాంగ్రెస్), మామకన్ను పంచాయతీ కల్తీ రజిత (ఇండిపెండెంట్), దామరతోగు పంచాయతీ కల్తీ కృష్ణారావు (కాంగ్రెస్), కాచనపల్లి పంచాయతీ జర్పుల కిషన్ రావు (న్యూ డెమోక్రసీ), సాయనపల్లి పంచాయతీ కల్తీ కృష్ణవేణి (కాంగ్రెస్), రోళ్లగడ్డ పంచాయితీ భూక్య మంగమ్మ (బిఆర్ఎస్), గుండాల పంచాయతీ వార్డు అభ్యర్థులు:-1వ వార్డు చేబోతు గాయత్రి (బిఅర్ఎస్ న్యూ డెమోక్రసీ కూటమి), 2వ వార్డు ఈసం కృష్ణ న్యూ డెమోక్రసీ , 3వ వార్డు ఈసం చంద్రయ్య (కాంగ్రెస్), 4వ వార్డు తాటి పాపారావు (బిఆర్ఎస్ న్యూ డెమోక్రసీ కూటమి ) ,5వ వార్డు సనప ఝాన్సీ (కాంగ్రెస్), 6వ వార్డు గడ్డం హాసిని (బిఆర్ఎస్ న్యూ డెమోక్రసీ కూటమి), 7వ వార్డు జాటోత్ వీరన్న (కాంగ్రెస్),8వ వార్డు పూణెం అశోక్ ( న్యూ డెమోక్రసీ),9వ వార్డు ఈసం యశోద (న్యూ డెమోక్రసీ ),10వ వార్డు వాగబోయిన శ్రీలత( న్యూ డెమోక్రసీ), 11వ వార్డు కల్తి ప్రమోదు( న్యూ డెమోక్రసీ), 12వ వార్డు కల్తీ సుదర్శన్( ప్రజా పంథా మాస్ లైన్), గెలుపొందిన నూతన కార్యవర్గానికి అధికారులు ప్రజలు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి చేతిరాత, డ్రాయింగ్ పోటీల్లో..
# మెరిసిన కేరళ స్కూల్ విద్యార్థులు

**మల్లాపూర్, డిసెంబర్ 17 (నినాదం) :** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన చేతివ్రాత, డ్రాయింగ్ పోటీ విభాగాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సిబి అనిల్ సింగ్ మాట్లాడుతూ సీనియర్ విభాగంలో డ్రాయింగ్‌లో శ్రీనిత్, జూనియర్ విభాగంలో ఇమ్రాన్, సబ్-జూనియర్ విభాగంలో జహనవి బహుమతులు సాధించారు. చేతివ్రాతలో సీనియర్ విభాగంలో దేవప్రియా, జూనియర్ విభాగంలో దీక్షిత, సబ్-జూనియర్ విభాగంలో ప్రవర రెడ్డి బహుమతులు పొందారు. వీరికి కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు బహుమతులు, స్మారక చిహ్నాలు పంపిణీ చేశారు.





## 25 ఏళ్ల తరువాత మంగాపురం కాంగ్రెస్ కైవసం

**పాలేరు డిసెంబర్ 17 ( నినాదం)**

నేలకొండపల్లి మండల పంచాయతీలో పాగా వేసేందుకు కాంగ్రెస్ గత 25 ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు.ఎట్టకేలకు 25 ఏళ్ల తరువాత వారి కల నెర వేరింది.జిల్లాలోనే అతి పెద్దదైన మంగాపురం తండా ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా గత 25 ఏళ్ల గా కూటమి మూడు పర్యాయాలు, రెండు పర్యాయాలు బీఆర్ఎస్ విజయం సాధించారు.గత 25 ఏళ్లగా కాంగ్రెస్ పంచాయతీ ని కైవసం చేసుకోవాలని ప్రతీ ఎన్నికలలో పోటీ చేస్తుంది. వివిధ కారణాల వలన కాంగ్రెస్ ఓటమి చూస్తుంది. కానీ ఈ ఎన్నికను రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి 25 ఏళ్ల కోటను కూల్చేసి.కాంగ్రెస్ విజయం సాధించారు. తాజా గా జరిగిన ఎన్నికలలో తాజా మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్ సతీమణి విజయ ను బరిలోకి దింపారు.కాంగ్రెస్ అభ్యర్థి గా ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సతీమణి ఆశోక్ రాణి తలపడ్డారు.పంచాయతీ పోరు లో కాంగ్రెస్ అభ్యర్థి ఆశోక్ రాణి 139 ఓట్ల మెజార్టీ సాధించారు. స్థానిక నాయకులు సమన్వయం గా పని చేసి 25 ఏళ్ల కోట పై జెండా ఎగరవేయటంతో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల ఆనందం కు హద్దులు లేవు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఆశోక్ రాణి మాట్లాడారు.తన గెలుపు కోసం అహర్నిషలు శ్రమించిన ప్రతీ కార్యకర్త ముఖ్యంగా మంత్రి శ్రీనివాసరెడ్డి,దయాకర్రెడ్డిలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.గ్రామాని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.



### సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ దావూద్‌లకు
## మంత్రి పొంగులేటి సన్మానం

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం)**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధ వారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులను సన్మానించారు.ఈ సంద ర్భంగా ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామ పంచాయతీ నూ తన సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ దావూద్‌లను శాలువా లతో సత్కరించి, స్వీట్లు తినిపిస్తూ మంత్రి అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పారదర్శకంగా వ్యవ హరించాలని మంత్రి సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించడం ప్రజాప్రతి నిధుల బాధ్యత అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూతో పోచంపాడ్ గురుకుల పాఠశాల విద్యార్థిని మృతి

**గురుకుల పాఠశాల ముందు మృతదేహంతో కుటుంబ సభ్యుల నిరసన**

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం):**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని పోచంపాడు లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్య అభ్యసిస్తున్న సాయి లిఖిత అనే విద్యార్థిని వారం రోజుల నుండి డెంగ్యూ జ్వరంతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసు కున్న విద్యార్థులు తల్లిదండ్రులు చికిత్స కోసం నిర్మల్ జిల్లాలో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తీసుకువెళ్లి చికిత్సలు చేయిస్తున్నారు. నిర్మల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు అందిస్తున్న ప్పటికీ, మరింత అదనపు మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ తీసుకువెళ్లారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయి లిఖిత అనే విద్యార్థిని మృతి చెందింది. దీంతో మృతి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ కూతురు మృతి చెందిందంటూ మృతదేహంతో పాఠశాల ముందు విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మృతదేహంతో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మెండోర మండల ఎస్సై, సుహాసిని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చేరుకొని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.

## ధోన్ పాల్ సర్పంచిగా ముత్యాల భాజమ్మ విజయం

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం):**



మోర్తాడ్ మండలంలోని ధోన్ పాల్ గ్రామ సర్పంచిగా ముత్యాల బాజమ్మ రాములు విజయం సాధించారు. స్థానిక సంస్థల ఎన్నికల లో ధోన్ పాల్ గ్రామ సర్పంచ్గా ముత్యాల బాజమ్మ విజయం సాధించడం పట్ల, విజయం అందించిన గ్రామస్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు నూతన సర్పంచిగా ఎన్నికైన ముత్యాల భాజమ్మ తెలియజేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ధోన్ పాల్ గ్రామ సర్పంచ్ ముత్యాల బాజామ్మ తెలియజేశారు.

## ధర్మోర గ్రామ నూతన సర్పంచిగా కర్నాల మానస ఎన్నిక

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం):**



మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామ సర్పంచ్ గా కర్నాల మానస లక్ష్మణ్ ఎన్నికయ్యారు. బుధవారం రోజున జరిగిన మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో జరిగిన పోలింగ్ లోను, కౌంటింగ్ లోను అత్యధిక మెజార్టీ సాధించి నూతన ధర్మోరా గ్రామ సర్పంచ్ గా కర్నాల మానస లక్ష్మణ్ లు విజయం సాధించడం పట్ల, తమకు సర్పంచిగా పట్టం కట్టిన గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తల్లి-శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

**ఖమ్మం డిసెంబర్ 17(నినాదం):**

తల్లి–శిశువుల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డెంటల్ విభాగం, ఎన్.ఆర్.సి (పోషకాహార పునరుద్ధరణ కేంద్రం), ఎం.సి.హెచ్ (తల్లి–శిశు ఆరోగ్య) వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్.ఆర్.సి అనేది తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రం అని దీనిలో వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక పోషకాహార భోజనం, అవసరమైన ఔషధాలు పిల్లల బరువు, ఎత్తు తల్లిదండ్రులకు సరైన పోషకాహారం గురించి అవగాహన, చికిత్స అనంతరం పిల్లల ఆరోగ్యంపై పర్యవేక్షణ అవసరమైన రిఫరల్ సేవలు అందిస్తున్నామని, అనంతరం డీ.ఈ.ఐ.సి కేంద్రం ని సందర్శించారు.,



ఇది జననం నుంచి పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, పోషక లోపాలు అభివృద్ధి లోపాలను తొలి దశలో గుర్తించి చికిత్స అందించే కేంద్రం, డీ.ఈ.ఐ.సి లో గుర్తించే ప్రధాన సమస్యలు (నాలుగు విభాగాలు): పుట్టుకతో వచ్చే లోపాలు, చిన్ననాటి వ్యాధులు, పోషక లోపాలు, డీ.ఈ.ఐ.సి లో అందించే సేవలు: పిల్లల ఆరోగ్య పరీక్షలు మరియు తొలిదశలో గుర్తింపు, వినికిడి, చూపు, దంత ఆరోగ్యం, శారీరక చికిత్స, మాటల చికిత్స వంటి సేవలు, అవసరమైన వైద్య చికిత్సలు ఉన్నత కేంద్రాలకు పంపించే సేవలు తల్లిదండ్రులకు మార్గదర్శనం అవగాహన, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం ద్వారా గుర్తించిన పిల్లలకు సేవలు అభివృద్ధి లోపాలు వైకల్యాలు,గుర్తింపు చికిత్స లబిస్తాయని టెలిపారు. తదుపరి మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నరేందర్ తో సమావేశమై, ఆసుపత్రిలో అమలవుతున్న తల్లి–శిశు ఆరోగ్య సేవలు, పోషకాహార సహాయం, వైద్యులు మరియు సిబ్బంది లభ్యత, అలాగే రిఫరల్ సేవలు వంటి ముఖ్య అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా ప్రభావవంతమైన వైద్య సేవలు అందేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, అవసరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని సూచనలు చేశారు.

### నిజామాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన
# గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం):**





నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 23.35 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 54.69 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 165 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 19 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 146 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1620 వార్డు స్థానాలకు గాను 490 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1130 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1490 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. భీంగల్, బడా భీంగల్, రామన్నపేట్, మోర్తాడ్, కమ్మర్పల్లి, అంకాపూర్, ముప్కాల్, బాల్కొండ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.



### నాగండ్ల లక్ష్మీ చిత్రపటానికి నివాళులు అర్పించిన
## మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, డిసెంబర్ 17(నినాదం ):**

నాగండ్ల లక్ష్మి చిత్రపటానికి మాజీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని 6 డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు మాతృమూర్తి దిశ దిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. పువ్వాడ వెంట మాజీ డిసిసి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ సుడ చైర్మన్ బచ్చు విజయకుమార్, బి ఆర్ ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రఘునాధపాలెం పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, రఘునాధపాలెం బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు

## కుక్కునూరు గ్రామ సర్పంచ్‌గా గుండేటి భూమారెడ్డి

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం):**




వేల్పూర్ మండలంలోని కుకునూరు గ్రామ సర్పంచ్ గా గుండేటి భూమారెడ్డి విజయం సాధించారు. గుండేటి భూమారెడ్డి విజయం సాధించడం పట్ల, గ్రామ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



## బాధితురాలి చికిత్స కోసం ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**ఆర్మూర్, డిసెంబర్ 17 (నినాదం) :**

బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన జమ్మి గారి సునందకు మోకాలి శాస్త్ర చికిత్స నిమిత్తం ఎల్ఓసి పథకం కింద 75 వేల రూపాయల ఎల్ఓసిని బాధిత జమ్మి సునంద కుటుంబ సభ్యులకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం అందజేశారు. మోకాలి నొప్పితో బాధపడుతున్న భీంగల్ పట్టణం కు చెందిన సునందకు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. అతి నిరుపేద కుటుంబం కావడం, డబ్బులు చికిత్స నిమిత్తం అవసరం ఉండగా నాయకులు ఈ విషయమై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి బాధితురాలికి 75 వేల ఎల్ఓసి అందజేసి ఆదుకున్నారు. ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### మూడో వార్డు అభ్యర్థిగా ఆర్యవైశ్య మహిళ పెనుగొండ పద్మావతి భారీ విజయం

**పాలేరు డిసెంబర్ 17 ( నినాదం)**



నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ ఎన్నికలలో పాల్గొన మహిళ మూడో వార్డు భారీ మెజార్టీతో గెలుపొందిన పెనుగొండ పద్మావతి. ఎక్కడ వెనకడుగు వేయకుండా పోరాడి విజయం సాధించింది. మూడో వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన.పెనుగొండ పద్మావతి కానీ వినీ ఎరుగని రీతిలో రికార్డ్ స్థాయిలో అధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి. ప్రతిపక్షంలో కూడా ధైర్యంగా పోటీకి నిలబడిన మూడవ వార్డు అభ్యర్థిగా నాకు ఓట్లు వేసి గెలిపించి, ప్రజలు ఆశీర్వదించిన,రాజేశ్వరపురం ప్రజానీకానికి పెద్దలకు, మహిళలకు,యువకులకు, ప్రతి ఒక్క ఓటరు మహాశయులకు నా కృతజ్ఞతలు.రాజేశ్వరపురం మూడవ వార్డు గ్రామ ఓటర్లకు అభ్యర్థిలకు నా గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు గత కొన్ని రోజులుగా రాజేశ్వరపురం గ్రామపంచాయతీ 3 వార్డు ఎన్నికల్లో అహర్నిశలు,శక్తివంచన లేకుండా కష్టపడి కృషి చేసిన,కార్యకర్తలకు మరియు యూత్ ప్రజలు నాయకులకు అభిమానులకు పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు, తెలియజేస్తున్నాను.

## ఖమ్మం మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

### ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం)**



ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, క మాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసి ద్ధత వ్యక్తం చేసింది.అయితే అందు కు అవసరమైన భూసేకరణ ప్రక్రి యను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచం ద్ర రైల్వే జీఎం కు గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు.ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు.ఖమ్మం – పం దిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రా సింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సి ద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబి నిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నం దున, అందుకు సంబంధించిన ప్ర క్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు.ఈ అంశం ప్రస్తు తం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అను మతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.

## పొంగులేటిని కలిసిన దమ్మపేట సర్పంచ్, వార్డు సభ్యులు

### అభినందించిన మంత్రి

**దమ్మపేట, డిసెంబర్ 17(నినాదం):**



మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యర్థి పై ఘన విజయం సాధించిన దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వార్డు సభ్యులతో కలిసి బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులను, ప్రజాప్రతినిధులను మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు మీపై ఉంచి ఇంతటి విజయాన్ని చేకూర్చిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, దమ్మపేటను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.

# చలికాలంలో గుండె వ్యాధుల బారిన పడే ఆస్కారం ఎక్కువ

- చల్లని వాతావరణంలో బయటకు వెళ్లడం తీవ్రమైన శారీరక శ్రమ ప్రమాదకరం
- మెడికవర్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రావు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం) :**

చలికాలంలో గుండెవ్యాధుల బారిన పడే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రావు పేర్కొన్నారు. ఎక్కువగా యుక్తవయసులో ఉన్న యువత ఈ గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సరైన ఆహారపు అలవాట్లు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉండే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని సమాజంలో తమ వంతు బాధ్యతగాసూచిస్తున్నట్లు తెలిపారు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ లో చలి తీవ్రత వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులబారిన పడుతున్నారని ప్రజలు తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.. ఒక్క సారిగావాతావరణంలో మార్పులు రావడంతో చలి తీవ్రత ఎక్కువగా పెరగడంతో రక్త ప్రసరణలో ,శరీర అవయవాల్లో రక్తప్రసరణ లోమార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు బారిన యుక్త వయసులో ఉన్న యువకుల తోపాటు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడినవారు గుండెపోటుకు గురవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ద్వారా తెలుస్తుందన్నారు. ఎక్కువగా చలికాలం మొదలైనతర్వాత ఇప్ప వయసులో ఉన్నవారు బిపి బ్లడ్ ప్రెషర్ రక్తనాళాల్లో కొవ్వు సమస్య తలెత్తడం అలాగే హిమోగ్లోబిన్ ప్లేట్ లైట్లు రక్తస్రావం సమస్యలు చెమటలు అలసట లాంటి లక్షణాలు కనబడితే నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను సంప్రదించి వైద్యులసలహాలు సూచనలు పాటించాలని సూచించారు. చాలావరకు గుండెపోటు అనేది ఆకస్మికంగా ఒక్కశాతం మాత్రమే వస్తుందని మిగిలిన గుండెపోటు వచ్చే సమయంలో రెండు మూడు నెలల ముందునుంచి రకరకాల అనారోగ్య సమస్యలు అలసట దమ్ము చెమటలు రావడం శరీరంలో వీక్నెస్ ఉడాసిటీ ఒత్తిడి ఇలాంటి లక్షణాలు కనబడతాయని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఉన్నవారు సైతం సరైన జాగ్రత్తలు పాటించినప్పటికీ చాలావరకు 70 నుండి 80 ఏళ్ల వరకు ప్రశాంత ప్రశాంతంగా ఇలాంటి గుండెసంబంధిత వ్యాధులు బారిన పడకుండా ఉండే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వైద్యులు ఒక ఆరోగ్య పరీక్ష చేస్తున్నారంటే కచ్చితంగా ఏదో ఒక కారణం ఉంటుంది కానీవైద్యులపై అపోహలు వీడి ఎప్పటికప్పుడు వారాల తరబడి అనారోగ్య సమస్యలు కనబడినప్పుడువైద్యున్ని సంప్రదించి తగు వైద్యం చేయించుకోవాలని సూచించారు. అభివృద్ధి చెందినదేశాల్లో అమెరికా గాని జపాన్ ఇంకా ఏ దేశమైనా గాని గతంలో పురాతన కాలంలో ఉన్నవైద్యాన్ని పాటించినప్పటికీ ఆరోగ్యం తరహా పాటు వ్యాయామంతో పాటు తగు ఆహారపుఅలవాట్లు మార్చుకొని ఆరోగ్యంగా జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు.రోజూ తేలికపాటి నడక, యోగ, శ్వాస వ్యాయామాలు చేయడం గుండెకు మేలు చేస్తుందన్నారు.ఛాతిలో నొప్పి, ఎడమ చేతికి నొప్పివ్యాపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యంచేయకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు తెలియజేశారు. మెడికవర్హాస్పిటల్స్, నిజామాబాద్‌లో అత్యాధునిక కార్డియాక్ విభాగం ద్వారా ఈసీజీ, ఎకో, ట్రెడ్‌మిల్టెస్ట్, యాంజియోగ్రఫీ వంటి అన్ని రకాల గుండె పరీక్షలు, చికిత్సలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ సందీప్రావు తెలిపారు. ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె వ్యాధులనునియంత్రించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్, నిజామాబాద్ సెంటర్ హెడ్ స్వామి, డీఎంఎస్ యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం

## సీఎం చంద్రబాబు



**అమరావతి (నినాదం):** ప్రభుత్వ పాలనలో మెరుగైన ఫలితాలు వచ్చే ఫీడ్ బ్యాక్ కు ప్రాధాన్యం ఇస్తున్నాం. మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. జీఎస్డీపీ కేపీఐ, పబ్లిక్ పర్షపన్ గోల్స్ పై కలెక్టర్ల సదస్సు 5లో సీఎం ప్రసగించారు. కేవలం ప్రాసెస్ కోసం కాకుండా ఫలితాలు ఎలా వస్తున్నాయనే దానిపై పని చేయాలని సీఎం అన్నారు. డబ్ల్యూహెచ్ ఓ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ 2030కి సాధించాలని పెట్టుకుందన్నారు. భారత్ కూడా అందులో సిగ్నేటరీగా ఉందన్నారు. అందులోని పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కోసం మనం పని చేస్తున్నామన్నారు. ప్రజలకు సంతృప్తి లేకుండా పని చేస్తున్నాం అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేసే పనిలో ప్రజలు కలిసి వస్తున్నారా లేదా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ఒకప్పుడు ఇవన్నీ కష్టంగా ఉండేవన్నారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని పేర్కొన్నారు. 90వ దశకంలో టెక్నాలజీని ప్యాషన్ గా దత్తత తీసుకున్నాం అన్నారు. ఈ ఆఫీస్, ఫైల్స్ డిస్పోసల్, పీజీఆర్ఎస్ వంటివి ఇప్పుడు వచ్చాయన్నారు. ఎక్కువ గ్రీవెన్స్ వచ్చాయంటే ఆ విభాగం అంత బాగా పనిచేస్తుందని అర్థమన్నారు. గ్రీవెన్స్ లలో ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ అంచనాలు ఉంటాయన్నారు. పదిహేను వేల పింఛన్ ఇస్తే చాలదని కొందరు తనతో అన్నారని పేర్కొన్నారు. అందులో తప్పులేదన్నారు. కాకపోతే తాము వారికి సాధ్యాసాధ్యాలను అర్థమయ్యేలా చెప్పి ఒప్పించాలన్నారు.

**టెక్నాలజీతో ట్రాక్ చేస్తాం..**

కొన్ని విభాగాల్లో వ్యవస్థాగత లోపాలు ఉంటాయని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవస్థ దుర్వినియోగం వల్ల కొన్ని సమస్యలు వస్తాయన్నారు. వాటిల్లో రెవెన్యూ సమస్యలు ఒకటన్నారు. పై నుంచి కింది వరకు ఫైల్ డిస్పోసల్ అంటే ఫైల్ ట్రాన్స్ ఫర్ అనే అభిప్రాయానికి వచ్చారన్నారు. దీని వల్ల ఇంకా సంతృప్తి రాలేదన్నారు. ప్రస్తుతం అన్ని ఫైల్స్ ను ట్రాకింగ్ చేస్తున్నాం అన్నారు. దాని వల్ల ఏ అధికారి ఎలా డిస్పోజల్ చేశారో తెలుసుకుంటున్నామన్నారు. అందరికీ జవాబుదారీతనం ఉండేలా చూస్తున్నాం అన్నారు. బ్లాక్ చైన్ టెక్నాలజీ తో ఫైల్ డిస్పోజల్ ట్రాక్ చేస్తాం. ఎవరైనా పొరపాటు చేస్తే అందులో తెలిసిపోతుందన్నారు.

**డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్**

రానున్నది డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్ గవర్నమెంట్ అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బాగా చేశామని అనుకుంటున్నా జెట్టుల్ రావడం లేదన్నారు. ప్రజలు పనిని మెచ్చుకోకపోతే ఏదో లోపం ఉన్నట్లు అర్థం చేసుకోవాలన్నారు. విభాగాల మధ్య పనితీరులో అంతరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తాను డేటాను విశ్లేషిస్తున్నాను.. దాని వల్ల కొంత అవగాహన వస్తుందన్నారు. డిప్యూటీ సీఎం వేరే రంగం నుంచి వచ్చిన కష్టపడి పని చేస్తున్నారు. మొన్న కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. నోటిఫికేషన్ సమయంలో దానికి వ్యతిరేకంగా పిటిషన్లు, కంప్లైట్లు వచ్చి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వెళ్లే 31 కేసులు క్లియర్ చేసి ఉద్యోగాలు ఇచ్చామంటే అందుకే డేటా డ్రివెన్ విధానమే కారణమన్నారు. డీఎస్సీకి కూడా అదే విధంగా పరిష్కారం చూపామన్నారు. కానిస్టేబుల్ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బాబూరావు అనే కానిస్టేబుల్ రోడ్డు కావాలని అడిగితే, అడిగిన వెంటనే రోడ్డును శాంక్షన్ చేయించామన్నారు.

**అధికారాన్ని సద్వినియోగం చేయడం**

బాధ్యతగల ప్రభుత్వం అంటే అధికారాన్ని సద్వినియోగం చేయడం అని సీఎం చంద్రబాబు నాయుడు కుండబద్దలు కొట్టారు. పెట్టుబడులకు నారా లోకేష్ ఎప్పుడో బీజం వేస్తే ఇప్పుడు పెట్టుబడులు వస్తున్నాయి అన్నారు. అమెరికాలోని ప్రముఖులతో నారా లోకేష్ చర్చలు జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. గూగుల్ డేటాకి వస్తే ఏపీనే గుర్తొచ్చేదన్నారు. కాస్ట్ ఎఫెక్ట్ ఎనర్జీ వల్ల 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకొచ్చిందన్నారు.

**డేటా లేక్ తీసుకొస్తున్నాం**

డేటా లేక్ కూడా తీసుకొచ్చి సిటిజన్, ఫ్యామిలీ డేటా, రియల్ టైం ఫైల్స్ జనవరి నాటికి ఫైల్స్ ఆన్లైన్ లో ఉంచుతామన్నారు. అన్ని సేవలు కూడా ఆన్లైన్ కానున్నాయని వెల్లడించారు. ఆఫ్లైన్ విధానం పోవాలన్నారు. సెన్సార్, మైక్రోలో విభజనలు వాడుతున్నాం అన్నారు. రియల్ టైం డేటా కంపైల్ ఉంటే, ఏఐను కూడా వినియోగిస్తున్నామని ప్రకటించారు. హార్డ్ వర్క్, స్మార్ట్ వర్క్ చేస్తే ఏదైనా సాధ్యమని తెలియజేశారు.

**కేంద్ర ప్రయోజిత... సంక్షేమ పథకాలు**

కేంద్ర ప్రయోజిత పథకాలు డిఫాల్ట్ అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి.. వాటి లెక్కలు సరి చేసి తిరిగి అమలులోకి తెచ్చామన్నారు. పథకాలను సద్వినియోగం చేసి మౌలిక వసతులను డెవలప్ చేయాలన్నారు. పెట్టుబడి ప్రతిపాదనలు పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యం సంక్షేమానికి ఇవ్వాలన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని ఎన్నికల్లో హామీనిచ్చామన్నారు. పింఛన్లను తప్పకుండా ఫస్ట్ కి ఇస్తున్నాం అన్నారు. పేదల కోసే పని చేస్తున్నాం అన్నారు. పింఛన్లు ఇవ్వలేని పరిస్థితిని సరిదిద్దామన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో పిల్లలందరికీ పథకాన్ని వర్తింపజేశాం. ఆ పిల్లలే బాధ్యతగల పౌరులు తయారువుతారన్నారు. అన్నదాత సుఖీభవ రెండు పర్యాయాలు జయప్రదం చేశాం. దీపం 2, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకం విజయవంతం చేశామని గుర్తు చేశారు.

**అండగా నిలవాలి**

విశాఖలో 13.26 లక్షలు కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగాయన్నారు. నిర్ణయాలు తీసుకొని అమలు చేసే బాధ్యత జిల్లా కలెక్టర్లదన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను చేసే పరిస్థితికి రాష్ట్రం వచ్చిందన్నారు. ఏ కలెక్టర్ ఏ ప్రాజెక్ట్ ఎంత స్పీడ్ గా పూర్తి చేశారనేది పర్యవేక్షిస్తున్నాం అన్నారు. రాష్ట్ర డెవలప్మెంట్ కు సహకరించే వారికి అండగా నిలవాలని సూచించారు.

**సాధికారత కోసం**

సాధికారత కోసం ప్రభుత్వం దిశగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలకు కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్, మైనారిటీలకు సాధికారులను చేసేందుకు ఫోకస్ చేశామన్నారు. సెర్ప్ ముప్పై సంవత్సరాల క్రింద ప్రారంభించబడిన గుర్తు చేశారు. అర్బన్, మెప్మాలను బలపరుస్తున్నాం అన్నారు. మహిళా శిశు సంక్షేమం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇండ్లకు కనీస అవసరాలు పెడుతున్నాం. పీ4 వంటి వినూత్న కార్యక్రమానికి బీజం వేస్తున్నాం అన్నారు. పీ3 ఇప్పటికే అమలు చేస్తున్నాం అన్నారు. విధానాలను అందరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**సంస్కరణల తరువాతే దేశానికి గుర్తింపు**

1991 వరకు ప్రపంచం భారత దేశాన్ని గుర్తించలేదన్నారు. మన దేశం ఏం చేయలేదని ప్రపంచ దేశాలు అనేవి అన్నారు. అయితే 1991 తరువాత ఆలోచన విధానం మారిందని, ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాతనే అన్నీ సాధ్యపడ్డాయన్నారు. సిద్ధాంతాలు మనిషికి తిండి పెట్టవన్నారు. విలువలు, సిద్ధాంతాలు వేరన్నారు. టెక్నాలజీ వచ్చిన తరువాత ప్రపంచ పటంపై భారత్ తన సత్తా చాటిందన్నారు. యువత అధికంగా ఉండటే దేశంగా కూడా గుర్తింపు పొందిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ స్థిర ప్రభుత్వం ఏర్పరిచారన్నారు. ప్రపంచం గర్వించేలా ముందుకు సాగుతున్నామని వివరించారు. భారత్ ను నిర్లక్ష్యం చేయలేమని ప్రపంచం అంటోందన్నారు. సమర్ధవంతంగా పని చేయడం కోసం విధానాలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

**కలెక్టర్లే ప్రచారకర్తలు**

కలెక్టర్లే ప్రభుత్వానికి ప్రచారకర్తలని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వారి బుర్రలు కంప్యూటర్ చిప్ లా వేగంగా పని చేయాలన్నారు. ఏపీవైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు. క్వాంటం కంప్యూటింగ్, ఏయిరో స్పేస్ ప్రాజెక్టులు, స్పేస్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ వంటివి ఎన్నో వస్తున్నాయన్నారు. సంజీవని వంటి డిజిటల్ హెల్త్ ప్రాజెక్ట్ విజయవంతమైన గేమ్ ఛేంజర్ గా నిలుస్తుందన్నారు. వాటన్నింటిని విజయవంతం చేసే బాధ్యత కలెక్టర్ల భుజాలపై ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, విధానాల వల్ల ప్రతి పౌరుడు ప్రయోజనం పొందేలా చూడాలని సూచించారు. రాజకీయపరమైన అంశాలను రాజకీయ నాయకులు చూస్తారని.. వారి సహకారం కూడా పొందాలని కోరారు.

# నెప్పల్లి సెంటర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



**కృష్ణా, (నినాదం):** కృష్ణా జిల్లాలో జరిగిన ఓ ఘోర రోడ్డు ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన జిల్లాలోని పెనమలూరు నియోజకవర్గం పరిధిలోని కంకిపాడు మండలం నెప్పల్లి సెంటరులో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్రవానంపై ఇద్దరు ప్రయాణిస్తూ నెప్పల్లి సెంటరు వద్ద వాహనంపై రోడ్డు దాటే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రోడ్డుకు మరోవైపు నుంచి వస్తున్న ఓ కారు వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనానికి కారు బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా వాహనం కుదుపునకు గురైంది. వేగంగా ఢీకొన్న వైపు నుంచి ముందుకు కదిలింది. ఈ గ్రామంలో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి ముందుగా ఎగిరి రోడ్డు పక్కన పడ్డాడు. వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి ముందు వైపునకు వెళ్లి పడ్డాడు. మొదటి వ్యక్తి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అయితే వాహనం అదే క్రమంలో రోడ్డు పక్కన నిలుచున్న మరో వ్యక్తిని కూడా బలంగా ఢీకొట్టడంతో అతను కూడా కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి, రోడ్డు పక్కన నిలుచున్న వ్యక్తి ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో కారు ముందు భాగంగా దెబ్బతినింది. అక్కడే ఉన్న స్థానికులు సత్వరమే స్పందించి సహాయాక చర్యలకు దిగారు. ఆంబులెన్సును సమాచారం అందించి క్షతగాత్రులకు ఆంబులెన్స్ వచ్చే వరకు సహాయం చేశారు. అనంతరం ఆంబులెన్సులో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటన రికార్డైన సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే గత నవంబరు 29న కూడా కంకిపాడు మండలంలోని నెప్పల్లి వద్ద తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కొమటిగుంటలకు చెందిన సందోలు నరసింహులు, ఉయ్యూరుకు చెందిన పచ్చిగళ్ళ దానియేలు బైక్‌పై కంకిపాడు వైపు వస్తున్నప్పుడు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించారు. వరుసగా చోటు చేసుకుంటున్న ప్రమాదాలతో నెప్పల్లివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

## రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్




**అమరావతి, డిసెంబర్17 (నినాదం):** మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున 2కోట్ల విరాళం

**విజయవాడ, డిసెంబర్17 (నినాదం):** ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుపున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకం

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



**అమరావతి (నినాదం):** రాష్ట్ర అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారు చూపుతున్న చొరవ అభినంద నీయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సాధించిన ప్రగతిని వివరిస్తూ.. సుమారు 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేశామని వెల్లడించారు. అలాగే నీటి సంరక్షణలో భాగంగా లక్ష్యానికి అనుగుణంగా 1.20 లక్షల ఫాం పాండ్స్ (పంటకుంటలు) తవ్వడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా సుమారు 4,330 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు చెల్లించామని అన్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు కేవలం నిధుల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధి సాధించేలా రెవెన్యూ ఆర్జన మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధిని విస్మరించకూడదని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన జిల్లాలు కూడా ముందడుగు వేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని పిలుపునిచ్చారు.

# వాయు కాలుష్య కోరల్లోకి విశాఖ



**విశాఖపట్నం (నినాదం):** సుందరమైన సముద్ర తీరంలో వెలిసి విశాఖపట్నం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందా? పట్టణాన్ని కాలుష్యం కమ్మేస్తోందా? నానాటికీ పెరుగుతున్న కాలుష్యం ప్రజారోగ్యం ప్రభావం చూపుతుందా? అనే ప్రశ్నలు ప్రస్తుతం విశాఖవాసుల మెదళ్లను తొలుస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి నగరాలకు ఏ మాత్రం తీసిపోను వసతులు విశాఖ సొంతం. పోర్టులు, అందమైన కొండలు, ప్రముఖ దేవాలయాలు, ప్రఖ్యాతి గాంచిన పర్యాటక ప్రాంతాలు విశాఖలో ఉన్నాయి. అయితే ఇటీవల నమోదవుతున్న ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ విశాఖవాసులను కలవరపరుస్తోంది. 2016లో సగటున 103గా ఉన్న ఏక్యూఐ ఈ ఏడాది డిసెంబరు నాటికి దాదాపు 239 ఏక్యూఐకు చేరుకుంది. ప్రస్తుతం 190 వరకు నమోదవుతూ ఆందోళన కలిగిస్తోంది.

**కాలుష్యంతో శ్వాసకోస సమస్యలు**

వాయు కాలుష్యం కారణంగా శ్వాసకోస సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, పెద్దలు ఇబ్బంది పడతారని పేర్కొంటున్నారు. సున్నితమైన శ్వాసకోస వ్యవస్థ ఉన్నవారు మరింత అవస్థలు పడే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఆరోగ్యంగా ఉండేవారు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడే అవకాశం లేకపోలేదని అంటున్నారు. వారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది రావొచ్చని, గొంతులో దురద వంటివి కలగవచ్చని పేర్కొంటున్నారు. అంతేకాకుండా మరికొందరికి చర్మ సంబంధిత వ్యాధులకు దారి తీయవచ్చని చెబుతున్నారు.

**గణనీయంగా పెరిగిన వాయు కాలుష్యం**

2016లో సగటున 103గా ఉన్న ఏక్యూఐ 2025 డిసెంబర్ నాటికి 239కి చేరుకోవడం ఆందోళన కలిగించే విషయమని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయంగా వారు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. 2020 నాటికి 95కి ఏక్యూఐ తగ్గిందని గుర్తు చేస్తున్నారు. అది అది కోవిడ్ లాక్ డౌన్ కారణంగా అని చెబుతున్నారు. లాక్ డౌన్ సమయంలో పరిశ్రమల మూసివేత, వాహనాల రాకపోకలు నిలిచిపోవడం వల్ల ఏక్యూఐ 95కి తగ్గిందని అంటున్నారు. ప్రస్తుతం ఏక్యూఐ సంఖ్య పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వాలదే కాదు.. ప్రజల బాధ్యత కూడా**

పరిశ్రమల కాలుష్యానికి తోడు.. వాహనాల కాలుష్యం కూడా నానాటికీ పెరుగుతోందని పర్యావరణ నిపుణులు అంటున్నారు. వ్యక్తిగత వాహనాలకు ప్రాధాన్యం పెరగడం వల్ల వాహనాల వల్ల వాయు కాలుష్యానికి ఆస్కారం ఏర్పడుతుందంటున్నారు. పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని.. అయితే ప్రజలు కూడా కాలుష్య నియంత్రణ విషయంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నారు. వీలైనంత వరకు ప్రజా రవాణాను వినియోగించాలని, కార్ పూలింగ్ వంటి వాటిని ఆచరించే ప్రయత్నం చేయాలని, తమ నివాస ప్రాంతాల్లో చెట్లను సంరక్షించాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలంటున్నారు. ఏసీల వినియోగం తగ్గించేందుకు చూడాలని కోరుతున్నారు. వీలైనంత వరకు కాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నం పౌరుల నుంచి ఉండాలని అభిప్రాయపడుతున్నారు.

# భూసమస్యలను సీఎం సహకారంతో పరిష్కరించాం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు



**కందుకూరు, డిసెంబర్17 (నినాదం):** కందుకూరు నియోజకవర్గంలోని నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ భూ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో పరిష్కరించామని నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కందుకూరులో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ భూములు గత 20 ఏళ్లుగా 'గర్భకండ్రిక' జాబితాలో ఉన్నాయన్నారు. దాని కారణంగా భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని పేర్కొన్నారు.. సీఎం సహకారంతో ఇటీవలే ఆ సమస్యను పరిష్కరించి, ఆ భూములకు మోక్షం కల్పించామన్నారు. కాలనీలో ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. రెవెన్యూ శాఖ నుంచి కాలనీ మ్యాప్, ప్లాట్ల వివరాలు తెప్పించుకొని... వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అందే విషయంలో ప్రజలు చిన్న ఇబ్బంది కూడా పడకూడదన్నదే తన ఆశయం అని ప్రకటించారు.

**ఎలాంటి నష్టం జరగదు**

మెడికల్ కాలేజీలకు సంబంధించి పీపీపీ విధానంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి తప్ప ఎలాంటి నష్టం జరగదని ఎమ్మెల్యే నాగేశ్వర రావు స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడంలో పోటీ పడాల్సింది పోయి, ముట్టడిస్తాం, విధ్వంసం చేస్తాం అంటే తమ ప్రభుత్వం భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పుడైనా అభివృద్ధికి సూచనలిస్తే తప్పకుండా తీసుకుంటాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని సమర్థిస్తోందని పేర్కొన్నారు. అయినా కూడా వైసీపీ నేతలు కావాలని పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. వీలైనంత త్వరగా వైద్య కలాశాలలు అందుబాటులోకి వస్తే పేద విద్యార్థులు, పేదలకు మేలు జరుగుతందని తెలిపారు. ఇల్లు ముట్టించడానికి, యుద్ధాలు చేయడానికి కాదు ప్రజాసేవ కోసం తాము ఉన్నామని స్పష్టం చేశారు. కేవలం వైసీపీ నేతల భ్రమల వల్లనే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. 11 సీట్లకు పరిమితం చేసినా కూడా వైసీపీలో మార్పు రాలేదని అర్థమైందన్నారు. ఇప్పటికైనా విద్వేషాలను వీడాలని సూచించారు. దౌర్జన్యాలు, దొమ్మిలతో ప్రభుత్వాన్ని భయపెట్టలేరన్నారు.

# కూటమి ప్రభుత్వం స్మార్ట్ టెక్నాలజీ ప్రవేశపెట్టింది

## • ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



**మైలవరం, డిసెంబర్17 (నినాదం):** అంగన్ వాడీ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 292 మంది ఐసీడీఎస్ సిబ్బందికి స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సుమారు 292 మంది ఐసీడీఎస్ సిబ్బందికి 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. వీటి విలువ రూ.36.50 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవల్లో వేగం, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అందులో భాగంగా అంగన్ వాడీలను కూడా సాంకేతిక సహకారంతో బలోపేతం చేస్తోందన్నారు. అంగన్ వాడీ సిబ్బందకి స్మార్ట్ టెక్నాలజీని అందిస్తోందని వివరించారు. స్మార్ట్ ఫోన్ల సహకారంతో మరింత వేగంగా అంగన్ వాడీ సేవలను అందించడానికి వీలు పడుతుందన్నారు. పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. తద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ ప్రజలందరికీ తెలుస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4జీ స్మార్ట్ ఫోన్లు సరిగ్గా పని చేయలేదన్నారు. అందుకే 5జీ నెట్వర్క్‌తో ఉన్న స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని తెలియజేశారు. అంగన్ వాడీ కార్యకర్తలకు జీతాన్ని రూ.11,500లకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మినీ అంగన్ వాడీలను అంగన్ వాడీ కేంద్రాలుగా మార్చిన ఘతన కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. అంగన్ వాడీ టీచర్లు, ఆశావర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనం లభించేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడును కోరామన్నారు. దానిపై త్వరలోనే సానుకూల వార్త వినిపిస్తుందన్నారు. అంగన్ వాడీలు కూడా తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొంటుడడం హర్షణీయమన్నారు. వారి పట్ల నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. ఐసీడీఎస్ సిబ్బంది అంకితభావంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# మద్యం కేసులో నిందితుడు చాణక్య బెయిల్ పిటిషన్‌పై విచారణ



**అమరావతి, డిసెంబర్17 (నినాదం):** మద్యం కేసులో నిందితుడుగా ఉన్న చాణక్య బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు విచారించింది. విచారణ నేపథ్యంలో అధికారులు చాణక్యను కోర్టుకు హాజరుపరిచారు. పిటిషన్ ను విచారించిన అనంతరం డిసెంబర్ 23న ఉత్తర్వులు వెల్లడిస్తామని కోర్టు వెల్లడించింది. దీంతో అధికారులు తిరిగి విజయవాడ జిల్లా జైలుకు నిందితుడిన తీసుకెళ్లారు. మద్యం కేసులో కీలక పాత్రధారిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు చాణక్య పని చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అతను ఏ8గా ఉన్నాడు. ఇదే కేసులో మాజీ ఐఏఎస్ ధనుంజయ రెడ్డి, పెల్లకూరు కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పల దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం విచారించిన విషయం విదితమే. అందుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 21కి కోర్టు వాయిదా వేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలిలతో కూడిన ధర్మాసనం వారి పిటిషన్లను విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాదులు సి.ఆర్యమ సుందరం, నిరంజన్ రెడ్డి, సిద్ధార్థ వేలు వాదనలు వినిపించగా కౌంటర్ అఫిడవిట్లకు సంబంధించి రెండు రిజాయిండర్లు దాఖలు చేశామని, మరొకటి సోమవారం దాఖలు చేస్తామని వారు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దీంతో కోర్టు తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ట్రయల్ కోర్టు తదుపరి చర్యలకు తమ మధ్యంతర ఉత్తర్వులు అడ్డంకి కాదని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# మాజీ సీఎం జగన్‌పై ఏపీ సాధుపరిషత్ ఆగ్రహం



**అమరావతి, డిసెంబర్17 (నినాదం):** తిరుమలపై వైయస్ జగన్ వ్యాఖ్యలు బాధాకరం. అక్కడ ఎటువంటి తప్పు జరిగిన భక్తులు బాధపడతారని ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. పరకామణి చోరీని జగన్ చిన్న కేసుగా అనడంపై సాధుపరిషత్ తరపున ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జగన్ పరాకమణి వ్యవహారం చేసిన వ్యాఖ్యలను స్వామిజీ ఖండించారు. పార్టీ తరపున ఎటువంటి వివరణ రాకపోవడాన్ని తప్పుబట్టారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వైసీపీ వ్యవహరించడం సరికాదన్నారు. వైసీపీ నేతలకు హిందువులంటే హీనంగా కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. వెంకటేశ్వర స్వామి అంటే అంత దీనంగా భావిస్తురా అని అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికలొస్తే హిందువులు విడిపోయి ఓట్లేస్తారని పగటి కలలు కంటున్నారా అని ప్రశ్నించారు. హిందువుల్లో చైతన్యం వచ్చిందని.. ప్రతి హిందువు కూడా వైసీపీ చేస్తున్న దురాగతాలను గమనిస్తున్నారని అన్నారు. గతంలో తప్పుల మీద తప్పులు చేశారు కాబట్టే వైసీపీని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. అయినా కూడా వైసీపీ నేతలకు బుద్ధి రావడం లేదని, పశ్చాత్తాపం కలగడం లేదని అన్నారు. వెంకటేశ్వర స్వామినే కించపరిచి మాట్లాడేంత అహం భావమా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి గురించి మాట్లాడుతుంటే ఎంత జాగ్రత్తగా మాట్లాడాలి.. కానీ వెటకారంగా మాట్లాడడం ఏమిటని అన్నారు. దేవుడి కంటే మనం గొప్పవారమా అని అడిగారు. ప్రధానులు కూడా స్వామివారి ముందు సాకిల పడుతున్నారన్నారు. చర్చికి, మసీదుకు తమను ఆహ్వానిస్తే వినమ్రులై వెళ్తామన్నారు. తాము ఇతర మతస్తుల మనోభావాలను గౌరవిస్తామన్నారు. అన్ని మతాలను తాము ప్రేమిస్తామన్నారు. కానీ వైసీపీ నేతలో ఆ సమభావన కనిపించడం లేదన్నారు. హిందువుల మీద, హిందూ ఆచారాల మీద, దేవాలయాలపై దాడులు చేయడమే పనిగా పెట్టుకున్నారని శ్రీనివాసానంద ఆరోపించారు. తప్పును సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వైసీపీ నేతలపై ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి వారి దివ్యమూర్తి నల్లరాయితో పోల్చిన భూమన కరుణాకర రెడ్డికి టీటీడీ చైర్మన్ పదవిని వైసీపీ ఇచ్చిందని గుర్తు చేశారు. హిందువులకు వైసీపీ నేతలు చేసిన మేలు ఏంటో చెప్పాలన్నారు. ఒక్క పూజారికైనా కనీసం ఐదు వేల రూపాయలు ఇచ్చారా అని వైయస్ జగన్ ను అడిగారు. కూటమి ప్రభుత్వం ధూప, దీప, నైవేద్యం పథక మొత్తాన్ని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచారన్నారు. ఏ రోజు వైసీపీ నేతలు హిందువుల పక్షాన నిలిచారో చెప్పాలన్నారు. వైవీ సుబ్బారెడ్డిని, కరుణాకర రెడ్డిని విచారణకు పిలవగానే భయం మొదలైందన్నారు. ఏవీఎస్ఓ సతీష్ కుమార్ అనుమానాస్పద మరణంపై అనుమానాలను వ్యక్తం చేశారు. త్వరలోనే బండారం బయటపడుతుందన్నారు. ఇంత జరుగుతుంటే పరకామణి చోరీ చిన్న విషయం అంటారా అని నిలదీశారు.

సంపాదకీయం

## ఆందోళనకరంగా రూపాయి పతనం!

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడిరది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడిరగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92`94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500`69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడిరచారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు
రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

# వాజ్‌పేయ్‌ను రాష్ట్రపతి చేయాలనుకున్న బిజెపి

### వాజ్‌పేయ్ తిరస్కరణతో వెనక్కి తగ్గిన పార్టీ
### అశోక్ టండన్ పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ప్రస్తావన

**న్యూఢిల్లీ, నినాదం:**

రాష్ట్రపతిగా వాజ్‌పేయి, ప్రధానిగా అద్వానీని చేయాలనుకున్నారా..బిజెపి చేసిన ఈ ప్రయత్నం విఫలం అయ్యిందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వాజ్‌పేయీ మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ఇప్పుడీ విషయాలు చర్చకు వస్తున్నాయి. అయితే వాజ్‌పేయ్ తిరస్కరణతో ఈ వ్యవహారం బయటరకు ర ఆకుండా పోయిందని తెలుస్తోంది. భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఏపీజే అబ్దుల్ కలామ్ పేరును ఎన్నుకోవడానికి ముందు ఆ పదవికి భాజపా అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరును ప్రతిపాదించిందట. ఆ సమయంలో వాజ్‌పేయీ మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్' లో ఆయన ఈ విషయాన్ని వెల్లడిరచారు. వాజ్‌పేయీ పేరును రాష్ట్రపతి పదవికి ప్రతిపాదించి, ప్రధాని స్థానంలో ఆ పార్టీ అగ్రనేత ఎల్.కె.అద్వాణీని ఎన్నుకోవాలని భాజపా సూచనలు చేసినట్లు అశోక్ టండన్ పేర్కొన్నారు. అయితే పార్టీ చేసిన ఈ ప్రతిపాదనను అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ నిరాకరించినట్లు తెలిపారు. ప్రధానిగా ఉన్న తాను రాష్ట్రపతి పదవికి మారడం సరైన చర్య కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. తాను ఎంతటి ప్రజాదరణ పొందిన నాయకుడిని అయినప్పటికీ.. మెజారిటీ ఆధారంగా రాష్ట్రపతి పదవిని పొందలేనని వాజ్‌పేయీ పేర్కొన్నట్లు అశోక్ టండన్ తెలిపారు. రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కుదిరేలా చర్చలు జరపడానికి ప్రధాన ప్రతిక్షమైన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్‌లను ఆయన ఆహ్వానించారన్నారు. అనంతరం రాష్ట్రపతి స్థానానికి ఎన్డీఏ తరఫున ఏపీజే అబ్దుల్ కలామ్‌ను అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీనికి కాంగ్రెస్ కూడా మద్దతు తెలపడంతో 2002లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతిపక్షాల మద్దతుతో అబ్దుల్ కలామ్ భారత రాష్ట్రపతిగా ఎన్నికైనట్లు తెలిపారు.వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోని అనేక ఘటనలను అశోక్ టండన్ తన పుస్తకంలో వివరించారు. అటల్`అద్వానీలకు విధానపరమైన అంశాలపై విభేదాలు ఉన్నప్పటికీ.. భారత రాజకీయాల్లో వారి భాగస్వామ్యం, సహకారం సమతుల్యతకు చిహ్నంగా ఉండేదన్నారు. వారి దిశానిర్దేశరలో భాజపా మరింత అభివృద్ధి చెందినట్లు రాసుకొచ్చారు. మొత్తంగా అద్వానీకి అదృష్టం కలసి రాలేదు. వాజ్‌పేయ్ తరవాత పదేళ్లు యూపిఎ పాలన సాగింది. ఆ సమయంలో రెండుసార్లు ఎన్నికల్లో బిజెపి ప్రతిపక్షానికే పరిమతం అయ్యింది. ఆ తరవాత మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించడంతో ఇక అద్వానీకి అవకాశం లేకుండా పోయింది.





**తెలంగాణ రాష్ట్రం బలమైన పునాదులు గల చరిత్ర మరియు సంస్కృతి కలిగి ఉంది. సుమారు 2000 సంవత్సరాల నాటి పూర్వ చరిత్ర సంస్కృతి వారసత్వ సంపదలు గల రాష్ట్రం ఏ ప్రాంతమైన దాని అభివృద్ధి చరిత్ర సాంస్కృతిక అంశాలు మాత్రమే కాకుండా భౌగోళిక అంశాలపై కూడా ఆధారపడి ఉంటుంది. వ్యాపార అభివృద్ధి రవాణా సౌకర్యాలు మాత్రమే కాకుండా ఇటీవల అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం కూడా పర్యాటక రంగానికి సాంస్కృతిక అభివృద్ధి కి పండుగలు తెలంగాణ సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడుతున్నాయి.**

# సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు.. తెలంగాణ పండుగలు



తెలంగాణలో సాంస్కృతిక పండుగలు:1. బతుకమ్మ 2. బోనాలు 3. సమ్మక్క సారక్క జాతర 4. కొమురవెల్లి మల్లన్న జాతర 5. నాగోబా జాతర 6. కురుమూర్తి స్వామి జాతర.7. చిత్తారమ్మ జాతర. పీర్ల పండుగ మొహర్రం 8. దసరా విజయ దశమి.

బతుకమ్మ పండుగ: తెలంగాణ పూల పండుగ బతుకమ్మ అనేది తెలంగాణ రాష్ట్రంలో రంగురంగుల పూలతో జరుపుకునే ఉత్సాహభరితమైన పండుగ. రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో ప్రత్యేకంగా కొత్తగా పూచే పువ్వులతో మహిళలు ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ తెలంగాణ సాంస్కృతికి ప్రతీక. రుతుపవనాల వలన సాధారణంగా తెలంగాణలోని మంచినీటి చెరువులు పుష్కలమైన నీరుతో నిండి ఉంటాయి. ఈ ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాల్లో సాగు చేయని బంజరు భూముల్లో అడవుల్లో పువ్వులు వివిధ రంగులతో వికసించే సమయం వీటిలో అత్యంత సాధారణమైనవి. గునుగు పూలు తంగేడు పూలు దసరాకు రెండు రోజుల ముందు వచ్చే సద్దుల బతుకమ్మ కి ఒక వారం ముందు పెత్ర మాసనాడు ఈ పండుగ ప్రారంభమవుతుంది. బతుకమ్మ పండుగ భూమి నీరు మనుషుల మధ్య అంతర్లైన సంబంధాన్ని కలిగి ఉంటుంది. అంతకు ముందు వారం అంతా మహిళలు బతుకమ్మను గౌరీదేవి బొడ్డెమ్మను తయారుచేసి చెరువులో నిమజ్జనం చేస్తారు. అట్లా చేయడం వల్ల చెరువులో నీటిని శుద్ధి చేయడానికి ఎక్కువ నీటిని నిల్వ ఉంచడానికి సహాయపడుతుంది. తెలంగాణ సాంస్కృతిక చిహ్నానికి బతుకమ్మ పండుగ మంచి ఉదాహరణ.

బోనాల పండుగ: బోనాలు మహంకాళి దేవికి పూజించే పండుగ. ఇది హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో జరుపుకునే పండుగ. బోనాలు సాధారణంగా ఆషాడ మాసంలో జూలై ఆగస్టు నెలలో జరుపుకుంటారు. పండుగ మొదటి చివరి రోజులలో ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా పూజల నిర్వహిస్తారు. కోరికలు తీరిన వాళ్లు అమ్మవారికి కృతజ్ఞతలు తెలిపే వేడుక భావిస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం ఇది అమ్మవారి నైవేద్యం. ఇంటిలోని స్త్రీలు తాజా మట్టి లేదా ఇత్తడి కుండలో వండిన అన్నం. వేప ఆకులు పసుపు పాలు బెల్లం తో తయారు చేస్తారు. మహిళలు ఈ కుండలను తలపై పెట్టుకుని ఆలయాల్లో అమ్మవారికి గాజులు చీరలతో సహా నైవేద్యాలు సమర్పిస్తారు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారమ్మ, నూకాలమ్మ, ఇలా వివిధ రూపాల్లో మహంకాళి పూజలు చేస్తారు. తెలంగాణలోని అతిపెద్ద సాంస్కృతిక పండుగలో పేరు ఎన్నిక గల పండుగ ఈ బోనాల పండుగ.

సమ్మక్క సారలమ్మ జాతర (మేడారం జాతర): సమ్మక్క సారలమ్మ జాతర లేదా మేడారం జాతర తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఆదివాసీల పండుగ. భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జాతర ప్రారంభమవుతుంది. అన్యాయాన్ని చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో తల్లి కూతుర్లు సమ్మక్క సారలందరూ పోరాటాలు చేశారు. కుంభమేళా తర్వాత దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులను పాల్గొంటున్న జాతర ఇది. 2018లో 10 మిలియన్ల మంది ప్రజలు పాల్గొన్నారు. ఆదివాసీలను వనదేవతలు కాపాడుతారని నమ్ముతారు. మేడారంలో దండకారణ్యంలో రిజర్వ్ ఫారెస్ట్ లో భాగమైన ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం లొ ఉన్న ఒక్కొక్క గ్రామం సమ్మక్క అద్భుత శక్తుల గురించి అనేక పురాణాలు ఉన్నాయి.

కొమురవెల్లి మల్లన్న జాతర: కొమరవెల్లి మల్లికార్జున స్వామి జాతర కొమరవెల్లి మల్లన్న దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. ఇది తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలోని కొమరవెల్లి గ్రామంలోని కొండపై ఉన్న దేవాలయం. ఇది సిద్దిపేట సమీపంలోని రాజీవ్ రహదారి పక్కన ఉంది. ప్రధాన దైవం శివుడు. మల్లన లేదా మల్లికార్జున స్వామి అవతారం ఈ దేవుడిని మహారాష్ట్ర ప్రజలు కండోభ అని కూడా పిలుస్తారు. మల్లన్న భార్యలైన గొల్ల కేతమ్మ, గంగాదేవి మరియు మేడలమ్మ, పార్వతి దేవి లతో ప్రధాన ఆలయంలో ఉన్నాడు. మల్లన్న కథను గాయకులు ఇక్కడ పాడుతారు. ఆలయంలో కూడా వరండాలో భక్తులు మల్లన్న ముందు పట్నం భగవంతుని ప్రార్థించే రూపం అని పిలిచే ఒక ముగ్గు చిత్రించి పూజారిలతో ఒకరు సహాయంతో మల్లనను ప్రార్థిస్తారు.

నాగోబా జాతర: నాగోబా జాతర అనేది అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో జరిగే గిరిజన పండుగ. గోండు తెగకు చెందిన మెస్రం వంశస్థులు 10 రోజులపాటు జరుపుకునే రెండవ అతిపెద్ద గిరిజన పండుగ. ఇది మహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా మరియు మధ్యప్రదేశ్లోని మిశ్రమ వంశానికి చెందిన గిరిజనులు ఈ పండగలలో పూజలు చేస్తారు. మహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా కర్ణాటక జార్ఖండ్ మధ్యప్రదేశ్లోని మిశ్రమ వంశానికి చెందిన వేలాది మంది గిరిజనులు నాగోబా ఉత్సవంలో పాల్గొని పూజలు చేస్తారు.

కురుమూర్తి స్వామి జాతర: మహబూబ్నగర్ శ్రీ కురుమూర్తి శ్రీనివాస స్వామి ఆలయం తెలంగాణ లోని పురాతన ఆలయాల్లో ఒకటి. ఇది వెంకటేశ్వర స్వామి అని పిలవబడి విష్ణువు భక్తులకు ప్రధాన ఆరాధ్య ఆలయం. కొండలలోని ఒక గుడి ఉండడం శ్రీ లక్ష్మీ దేవి శ్రీనివాసుని పర్వతంలో తన ఉనికిని గ్రహించమని కాబట్టి భక్తులు సర్వశక్తివంతమైన దేవుడిగా ప్రార్థిస్తారు.

చిత్తారమ్మ జాతర: హైదరాబాదులోని గాజులరామారంలో పేద మరియు అనగా వర్గాల ఆరాధ్య దైవం చిత్తరము దేవికి చెందిన ఆలయం ఇది తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రయాదరణ పొందిన జాతరలో ఒకటి సాంప్రదాయ తెలుగు క్యాలెండర్ ప్రకారం పుష్య మాసంలో ఈ జాతర జరుపుకుంటారు.

అయిన హోలు (ఐలోని) మల్లన్న జాతర: అయిన వోలు మల్లికార్జున స్వామి దేవాలయం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అయినవోలు గ్రామంలో ఉంది. దక్షిణ భారతదేశంలోని పురాతన శివాలయాల్లో ఒకటి 11 వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయాన్ని కాకతీయ పాలకొల్లు నేర్పించారు. ఇది 108 స్తంభాలతో నిర్మించబడింది. తూర్పు వైపున పెద్ద అద్భుతమైన నృత్య మండపం ఉంది. చారిత్రక కీర్తి తోరణాలు నిర్మించబడ్డాయి. చాలామంది యాదవులు ఈ దేవుని కొలుస్తారు. ప్రముఖ అయినవోలు మల్లన్న జాతర సంక్రాంతి భోగినాడు ఇక్కడ ఘనంగా ప్రారంభమవుతుంది.

పీర్ల పండుగ: పీర్ల పండుగ అని కూడా పిలవబడే మొహరం తెలంగాణ రాష్ట్రంలో ఒక ముఖ్యమైన పండుగ. మొహరం అనేది ఊరేగింపుల ద్వారా నిర్వహించబడే పండుగ. ఈ ఆలయంలో అలం అనే స్మారక చిహ్నాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తారు. సూపి సమూహానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఊరేగింపు జరిగే ప్రాంతం చాలామంది ముస్లింలు హిందువులు కూడా ఈ ఆ హుస్సేన్ అని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొంటారు. హైదరాబాదులోని డబీర్ పుర ప్రాంతంలో అలంబరదాసుగా పరిగణిస్తారు. ఇక్కడ బీబీక అలం ప్రసిద్ధి. హైదరాబాదులోని బాదేషాహి అశోక్ ఖానాకు 400 సంవత్సరాల చరిత్ర ఉంది.

దసరా పండుగ(విజయదశమి): దసరా లేదా నవరాత్రి కూడా పిలుస్తారు. ఇది తెలంగాణలో జరుపుకునే ముఖ్యమైన పండుగ. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా నిలిచే విజయ దశమి పండుగను తెలంగాణ వ్యాప్తంగా సాంప్రదాయంగా ఉత్సాహంతో భక్తితో ఆనంద ఉత్సాహాలతో జరుపుకుంటారు. విజయదశమి అనే పేరు సంస్కృత పదం విజయదశమి నుండి వచ్చింది. అంటే దశమి రోజున విజయ పురాణాల ప్రకారం అత్యంత శక్తివంతమైన అసురులు లేదా రాక్షసులు ఎల్లప్పుడూ దేవతలను ఓడించి స్వర్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించేవారు. మహిషాసురులు అనే రాక్షసుడు అమిత బలిశాలయై భూమిపై విధ్వంసం సృష్టించడం ప్రారంభించాడు. మహిషాసురుని దుష్టశక్తులతో మొత్తం ప్రపంచం బాధపడుతుంటే బ్రహ్మ విష్ణు మహేశ్వర నోటి నుండి ఒక శక్తివంతమైన మెరుపు తీసుకోవడం జరిగింది. దేవతలకు ఇచ్చిన అన్ని ప్రత్యేక ఆయుధాలను ధరించి పది చేతులతో యువతిగా ప్రణామం చెందింది. ఈ శక్తి తర్వాత దుర్గామాత రూపాన్ని ధరించి సింహంపై స్వారీ చేసిన తర్వాత దుర్గ మహిశాసురులతో 9 పగళ్ళు రాత్రులు నిర్విరాంగా పోరాడింది. చివరగా అశ్విని శుక్లపక్షంలో పదవ రోజున మహిషాసురులు అనే రాక్షసుడు దుర్గచేతిలో చంపబడ్డాడు. ఈ విధంగా తెలంగాణలో తెలంగాణకు గొప్ప సంస్కృతి వారసత్వం విభిన్న ప్రకృతి సౌందర్యాలు, ప్రదేశాలు తదితర విభిన్న కళారూపాలే తెలంగాణ లోని ఈ మహత్తర పండుగలు. ఈ పండగల ద్వారా తెలంగాణ ఔన్నత్యం సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణ వీరత్వం తెలంగాణ చరిత్ర ప్రపంచానికి చాటి చెప్పిన సంఘటనలే ఈతెలంగాణ సాంస్కృతిక పండుగలు .

**పందిరి: శ్రీనివాసులు ఎంఏ( జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజె ,,(జర్నలిజం), పీజీ డీసీజే( జర్నలిజం), ఉస్మానియా యూనివర్సిటీ**



# ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

### పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు
### క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన

ముంబై : ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండిరచింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండిరచలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండిరచారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, భాజపా నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను. దాని అవసరం లేదు. నేను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని విలేకరులతో అన్నారు.

# రాజధాని కాలుష్యంపై ఆందోళన

### 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం

న్యూఢిల్లీ, నినాదం: దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖజఉఅ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి


### గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం
### తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు

సిద్దిపేట, నినాదం:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిరదని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్‌ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని.. వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయా..?

## అయితే ఈ విత్తనాలను తీసుకోండి..!



గుండె జబ్బుల బారిన పడడానికి కారణమైన అంశాలలో అధిక కొలెస్ట్రాల్ కూడా ఒకటి. నూనెలో వేయించిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, ధూమపానం, మద్యపానం వంటి వివిధ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా పేరుకుపోతూ ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులతో పాటు శరీర బరువు కూడా పెరుగుతుంది. ఇతరత్రా అనారోగ్య సమస్యల బారిన కూడా పడాల్సి వస్తుంది. నేటి తరుణంలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. అయితే జీవన విధానంలో మార్పుతో పాటు మన ఆహారంలో కొన్ని రకాల గింజలను తీసుకోవడం వల్ల ఈ సమస్య నుండి చాలా సులభంగా బయట పడవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. అధిక కొలెస్ట్రాల్ ను తగ్గించే గింజల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**అవిసె గింజలు..**

అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు అవిసె గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అవిసె గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు లిగ్నన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి అధిక కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. అలాగే గుమ్మడి గింజలు కూడా అధిక కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో దోహదపడతాయి. వీటిలో మెగ్నీషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉండడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. ఇక అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైటోస్టెరాల్స్ తో పాటు మంచి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**నువ్వులు..**



అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో నువ్వులు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా తయారవ్వడంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ ను తొలగించడంలో మనకు సహాయపడుతుంది. అలాగే అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మెంతులను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైబర్ తో పాటు సపోనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే అవయవాల నుండి కొలెస్ట్రాల్ ను తొలగించడంలో దోహదపడతాయి.

**కాలోంజి విత్తనాలు..**

కాలోంజి విత్తనాలు కూడా అధిక కొలెస్ట్రాల్ సమస్య నుండి బయటపడడంలో తోడ్పడతాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లామేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే జనపనార విత్తనాలను తీసుకోవడం వల్ల కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

# హైబీపీ సమస్యతో బాధపడుతున్నారా..?

ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. వయసు పైబడిన వారిలోనే కాకుండా యువతలో కూడా మనం ఈ సమస్యను చూడవచ్చు. మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, ఆందోళన, అధిక బరువు, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది అధిక రక్తపోటు బారిన పడుతున్నారు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే ఇక ప్రతిరోజూ మందులు మింగాల్సిందే. అయితే ఇప్పుడు చెప్పే సాధారణ చిట్కాలను పాటించడం వల్ల రక్తపోటు నుండి బయటపడడమే కాకుండా భవిష్యత్తులో కూడా ఈ సమస్య బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. రక్తపోటును సహజంగా తగ్గించే చిట్కాల గురించి ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**- బరువు తగ్గాలి..**

అధిక రక్తపోటుతో బాధపడే వారు ముందుగా శరీర బరువును తగ్గించుకోవాలి. 3 నుండి 5 కిలోల బరువు తగ్గడం కూడా అధిక రక్తపోటుపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా రక్తపోటును తగ్గించుకోవచ్చు. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, కొవ్వు తక్కువగా ఉండే పాల ఉత్పత్తులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తపోటుకు వాడే మందుల మోతాదును గణనీయంగా తగ్గించుకోవచ్చు. అదేవిధంగా రక్తపోటుతో బాధపడే వారు ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. రోజూ 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారు వారు తీసుకునే ఆహారంలో సోడియం తగ్గించుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.



**- మద్యం మానేయాలి..**

అధిక రక్తపోటు ఉన్నవారు రోజూ 1500 మిల్లీగ్రాముల కంటే ఎక్కువగా సోడియంను తీసుకో కూడదు. ఇలా చేయడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుంది. అంతేకాకుండా మద్యం సేవించడం వల్ల కూడా రక్తపోటు పెరుగుతుంది. రక్తపోటుతో బాధపడే వారు పూర్తిగా మద్యం తీసుకోవడం మానేయాలి లేదా మద్యం తీసుకోవడం తగ్గించాలి. ఇక కాఫీ తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికి రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది కాదు. కాఫీ తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. కనుక రక్తపోటుతో బాధపడే వారు కాఫీ తాగడాన్ని తగ్గించాలి.

**- సరైన నిద్ర అవసరం..**

అదేవిధంగా నిద్రలేమి కారణంగా కూడా రక్తపోటు వస్తుంది. కనుక 6 నుండి 8 గంటలు కచ్చితంగా నిద్రించాలి. దీని వల్ల రక్తపోటు స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఒత్తిడితో బాధపడే వారిలో కూడా రక్తపోటు స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కనుక రోజూ ధ్యానం, యోగా వంటివి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇక ధూమపానం కూడా రక్తపోటు స్థాయిలను గణనీయంగా పెంచుతుంది. ఇది రక్తనాళాలకు కూడా హానిని కలిగిస్తుంది. కనుక రక్తపోటుతో బాధపడే వారు ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండడం మంచిది. ఈ విధమైన చర్యలను తీసుకోవడం వల్ల రక్తపోటు స్థాయిలు తగ్గడమే కాకుండా భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నాయా..?



## అయితే వీటిని రోజూ మీ ఆహారంలో చేర్చుకోండి..!

మారిన జీవన విధానం కారణంగా తలెత్తే అనారోగ్య సమస్యలల్లో షుగర్ వ్యాధి కూడా ఒకటి. శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, మారిన ఆహారపు అలవాట్ల కారణంగా వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక్కసారి ఈ వ్యాధి బారిన పడితే జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుంది. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల మనకు ఇతరత్రా అనారోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. కనుక షుగర్ వ్యాధి బారిన పడి మందులు వాడడానికి బదులు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. జీవన విధానాన్ని మార్చుకోవడంతో పాటు ఇప్పుడు చెప్పే పదార్థాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధి బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**కాబూలీ శనగలు...**

ఉడకబెట్టిన కాబూలీ శనగలను ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కాబూలీ శనగలల్లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంతో పాటు జీర?శక్తిని మెరుగుపరచడంలో, వాపులను తగ్గించడంలో కూడా సహాయపడుతాయి. చియా విత్తనాలను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. వీటిలో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగించడంతో పాటు జీర?క్రియ నెమ్మదిగా జరిగేలా చేస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అదేవిధంగా రాస్ప్ బెర్రీలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైబర్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఇవి చక్కెర స్థాయిలను నియంత్రించడంలో దోహదపడతాయి.

**జామకాయలు...**

అదేవిధంగా పొట్టు మినపపప్పును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల చక్కెర స్థాయిలు అదుపులో ఉండడంతో పాటు జీర?శక్తి కూడా మెరుగుపడుతుంది. చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో జామకాయలు కూడా ఎంతగానో దోహదపడతాయి. వీటిలో అధికంగా ఉండే ఫైబర్ జీర?శక్తిని మెరుగుపరచడంతో పాటు చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.

**పాలకూర...**

పాలకూరను కూడా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. పాలకూరలో ఉండే ఫైబర్, విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇక ముడిబియ్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో దోహదపడుతుంది. ఈ పదార్థాలను తరుచూ ఆహారంలో భాగంగా తీసుకుంటూ, వ్యాయామం వంటివి చేస్తూ ఉండడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చని, షుగర్ వ్యాధి మన దరిచేరకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

## మార్కెట్

### ఓలా, ఉబర్‌కు పోటీగా..

# భారత్ ట్యాక్సీ వచ్చేస్తోంది



ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహ కార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార (కో–ఆపరేటివ్) క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటిం చింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేను న్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండ ‑నున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తైనట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది.యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని (100%) డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చు.

## ఇండిగో ప్రభావంతో తగ్గిన ఏటీఎఫ్ విక్రయాలు

ఈ నెల మొదటి 15 రోజుల్లో విమాన ఇంధనం (ఏటీఎఫ్) విక్రయాలు 4 శాతం తగ్గాయని పరిశ్రమ గణాంకాలు వెల్లడించాయి. కొవిడ్ అవాంతరాల నుంచి భారత విమానయాన రంగం గత రెండేళ్లలో కోలుకోవడంతో ఏటీఎఫ్‌కు గిరాకీ స్థిరంగా పెరుగుతూ వస్తోంది. అయితే కొత్త పైలట్ నిబంధనలను అమలు చేయడంలో విఫలం కావడం, సిబ్బంది కొరత, వాతావరణ ఇబ్బందులతో డిసెంబరు ప్రారంభంలో ఇండిగో విమానాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. ఫలితంగా ఏటీఎఫ్ విక్రయాల ధోరణిలో మార్పు వచ్చింది. డిసెంబరు 1–15 తేదీల్లో ఏటీఎఫ్ విక్రయాలు 3,31,400 టన్నులుగా నమోదయ్యాయి. ఏడాది క్రితం ఇదే నెలలో విక్రయాలు 3,45,400 టన్నులుగా ఉన్నాయి. నవంబరుతో పోలిస్తే ఇవి 7.2% తక్కువ. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ విక్రయాలు మాత్రం పెరిగాయి.

# 134 కోట్ల మంది ఆధార్ డేటా సేఫ్..

## పార్లమెంట్‌కు తెలిపిన కేంద్రం




భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనార్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. "ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటికేషన్ లావాదేవీలు జరిగాయి" అని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్–ఇన్– డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇనార్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

# స్టార్ హాస్పిటల్స్‌లో మెజార్టీ వాటా విక్రయం?




హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టార్ హాస్పిటల్స్ (స్టార్ హెల్త్ సైనెన్స్ ఇండియా)లో మెజార్టీ వాటా కొనుగోలుకు కార్పొరేట్ వైద్య సేవల సంస్థలు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. స్టార్ హాస్పిటల్స్ యాజమాన్యంతో ఈ సంస్థలు సంప్రదింపులు సాగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ప్రక్రియలో కేరళలోని కొజికోడ్‌కు చెందిన బేబీ మెమోరియల్ హాస్పిటల్స్ ముందున్నట్లు తెలిసింది. దీంతో పాటు ఫోర్టిస్ హెల్త్‌కేర్ కూడా పోటీ పడుతున్నట్లు సమాచారం. రూ.2,500–2,700 కోట్ల సంస్థాగత విలువ ప్రకారం స్టార్ హాస్పిటల్స్‌లో వాటా కొనుగోలుకు ఈ సంస్థలు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. స్టార్ హాస్పిటల్స్‌ను కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ గోపీచంద్ మన్నం, కార్డియాలజిస్ట్ డాక్టర్ రమేష్ గూడపాటి, మరికొందరు వైద్యులు, ఇన్వెస్టర్లు కలిసి 2014లో ఏర్పాటు చేశారు. స్వల్పకాలంలోనే ఈ ఆస్పత్రికి గుండె చికిత్సల్లో ఎంతో పేరు లభించింది. స్టార్ హాస్పిటల్స్‌కు హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని ఆస్పత్రి, ఇటీవల నానక్‌రామ్‌గూడలో ఏర్పాటైన రెండో ఆస్పత్రిలో కలిపి 600 వైద్య పడకలు ఉన్నాయి. ఇదే కాకుండా హైదరాబాద్‌లో మరో రెండు ఆస్పత్రులు, విజయవాడలో ఒక ఆస్పత్రిని వచ్చే రెండేళ్లలో ప్రారంభించాలని భావిస్తోంది. ఇతర స్పెషాలిటీ వైద్య విభాగాలకు వైద్య సేవలను విస్తరించే ఆలోచన కూడా ఉంది. దీనికి నిధులు అవసరం. అందువల్ల ఇన్వెస్టర్ల వైపు చూస్తున్నట్లు తెలిసింది. వ్యూహాత్మక భాగస్వామి వస్తే 51– 60% వాటా విక్రయించటానికి ప్రస్తుత యాజమాన్యం సుముఖంగా ఉన్నట్లు చెబుతున్నారు. లేని పక్షంలో ఆర్థిక సంస్థలకు కొంత వాటా విక్రయించి విస్తరణకు అవసరమైన నిధులు సమీకరించాలని భావిస్తున్నట్లు సమాచారం.

**కేకేఆర్ వ్యూహంలో భాగంగా..**

స్టార్ హాస్పిటల్స్‌లో మెజార్టీ వాటా సొంతం చేసుకోవటానికి ఆసక్తిగా ఉన్న బేబీ మెమోరియల్ హాస్పిటల్‌లో ప్రముఖ పీఈ పెట్టుబడుల సంస్థ అయిన కేకేఆర్ ప్రధాన వాటాదారుడిగా ఉంది. మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో కేకేఆర్ పెట్టుబడి పెట్టి ఆ పెట్టుబడిని అధిక లాభాలకు విక్రయించింది. బేబీ మెమోరియల్ హాస్పిటల్స్ ద్వారా మరికొన్ని ఇతర ఆస్పత్రులను కొనుగోలు చేసి మరో పెద్ద కార్పొరేట్ వైద్య సంస్థను నిర్మించే పనిలో నిమగ్నమైంది. ఇటీవల కొజికోడ్‌కే చెందిన మైత్ర హాస్పిటల్‌లో మెజార్టీ వాటాను రూ.1200 కోట్లకు బేబీ మెమోరియల్ హాస్పిటల్స్ కొనుగోలు చేయటం ఈ కోవలోకి వచ్చే నిర?యమేనని తెలుస్తోంది. ఇదే క్రమంలో స్టార్ హాస్పిటల్స్‌పై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

**దక్షిణాదిపై ఫోర్టిస్ దృష్టి**

ఫోర్టిస్ హెల్త్‌కేర్ కూడా విస్తరణ బాటలో ఉంది. దాదాపు 5,000 వైద్య పడకల సామర్థ్యం కల ఈ సంస్థ ఇతర ఆస్పత్రులను సొంతం చేసుకోవటంపై దృష్టి సారించింది. ఈ ఏడాది ప్రారంభంలో జలంధర్‌లోని శ్రీమాన్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను కొనుగోలు చేసిన విషయం విదితమే. ప్రధానంగా ఉత్తరాదికి పరిమితమైన ఈ సంస్థ ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి సారించినట్లు తెలిసింది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన గ్లెనిగల్స్ హాస్పిటల్స్‌ను ఈ సంస్థ సొంతం చేసుకున్న విషయం విదితమే. ఇప్పుడు ఇతర ఆస్పత్రుల వైపు చూస్తోంది.

# స్థిరాస్తి రంగంలో 7.3 శాతం వృద్ధి



దేశంలో సొంతింటి కొనుగోలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోందని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ రంగంలో 6.5– 7.3% వరకూ వృద్ధి కనిపించే అవకాశం ఉందని బ్రిక్‌వర్క్ రేటింగ్స్ అంచనా వేసింది. వడ్డీ రేట్లు తగ్గుతుండటం, ప్రజల వద్ద మిగులు మొత్తం పెరుగుతుండటం కలిసొస్తోందని బ్రిక్‌వర్క్ సీఈఓ మను సెహగల్ తెలిపారు. జీడీపీ వృద్ధి దాదాపు 8.2 శాతంగా ఉందని, ద్రవ్యోల్బణం నియంత్రణ స్థాయిలో ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సహా విశాఖపట్నం, అమరావతి ప్రాంతాల్లో నివాస గృహాల మార్కెట్ వృద్ధి చెందుతోందని బ్రిక్‌వర్క్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ కె.హెచ్.పట్నాయక్ అన్నారు. జీఏహెచ్ఎంసీ విస్తరణ, గ్లోబల్ రైజింగ్ సమిట్‌లాంటివి ఇక్కడ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రియల్ ఎస్టేట్ మంచి పనితీరు కనబరుస్తోందని వివరించారు. గూగుల్ వంటి సంస్థలు రావడమే ఇందుకు కారణమని తెలిపారు. రూ.25 కోట్లకు మించి రుణాలు తీసుకునే స్తిరాస్తి, ప్రభుత్వ సంస్థలకు తాము రేటింగ్ అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాల వృద్ధి నేపథ్యంలో వాణిజ్య స్తిరాస్తికి గిరాకీ కనిపిస్తోందన్నారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల వృద్ధిని సాధించాలంటే.. 12–13 శాతం వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని బ్రిక్‌వర్క్ రేటింగ్స్ అంచనా వేసింది.

### వరుసగా మూడో

# రోజూ నష్టాల్లో సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మళ్లీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి మిశ్రమ సంకేతాలున్నా.. విదేశీ మదుపర్ల అమ్మకాలు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఆలస్యం వంటివి మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా మీడియా, రియాల్టీ, కన్జ్యూమర్ డ్యూరబుల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీలు వరుసగా మూడోరోజూ నష్టాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 84,856.26 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,679.86) లాభాల్లో ప్రారంభమైంది. కానీ, ఎంతోసేపు ఆ ఆనందం నిలవలేదు. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 84,415.98 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకి 120.21 పాయింట్ల నష్టంతో 84,559.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 41.55 పాయింట్ల నష్టంతో 25,818.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.37గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. ఎస్‌బీఐ, ఇనోఫోసిస్, సన్‌ఫార్మా, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4320.20 వద్ద ట్రేడవుతోంది.

# మూడవ దశ సర్పంచ్ ఎన్నికల ఘట్టం పూర్తి





**వికారాబాద్, డిసెంబర్ 17(నినాదం):** జిల్లాలో పరిగి నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల మూడవ విడత పోలింగ్ బుధవారం ముగిసింది. ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సరళిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు పర్యవేక్షించారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుటుంబసభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరిగి మండలం మాదారం తదితర గ్రామాల్లో చోటు చేసుకున్న చదురు ముదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓటింగ్ సమయం ముగిసే సరికి పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది. చౌడపూర్ మండలం లో 78.54, దోమ 75.31, కుల్కచర్ల 79.77, పరిగి 86.72, పూడూర్ 75.72, మొత్తం 78.79 శాతం ఓటింగ్ నమోదైయింది. సర్పంచ్ ల పదవి కాలం ముగిసి చాల కాలం కావడంతో ఆశావాహులు అన్ని రకాల ఎత్తుగడలతో ఎన్నికల బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ ఎన్నికలు ఒరా ఓరిగా సాగాయి. అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ మద్దతుతో అభ్యర్థులు రాజీ లేకుండా ఎన్నికల్లో పోరాడారు. కొందరు చివరి వరకు అభ్యర్థులకు అండగా ఉన్నారు. కొందరు జిమ్మిక్కులతో నమ్మక ద్రోహానికి అభ్యర్థులు బలైన ఘటనలు ఎప్పటిలాగే ఈ సారీ కూడా జరిగాయి. రిజర్వేషన్ స్థానాల్లో గ్రామంలో ఎప్పటికి లాగే చాల వరకు డుడు బసవన్నలకే పట్టం కట్టారన్నది మేధావులు భావిస్తున్నారు. మార్పు మొదలైయింది సరైన సమయంలో సరైన అభ్యర్థులను ఎన్నుకుంటారనుకున్న ఆశలు నిరాశలైయ్యాయని మార్పు కు తావులేదని వారు భావిస్తున్నారు. సాధారణ స్థానాల్లో సర్పంచ్ పదవికి లక్ష్మి దేవిని పరుగులు పెట్టించారు. విచలవిడిగా డబ్బులు పంచారని తెలుస్తోంది. రిజర్వు స్థానాల్లో సహితం అధిక మొత్తం పంపకాలు జరిగినట్లు సమాచారం. బుధవారం చివరి దశ సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ కోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు.

## ధనుర్మాస వ్రత మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 17 (నినాదం) :** ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో గల శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి దేవాలయంలో శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. స్వామివారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వామివారి పల్లకి మోస్తూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అకాడమీ నుండి రాఘవేంద్ర, బీఆర్ఎస్ పార్టీ మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, చారి, బాలయ్య గౌడ్, నగేష్, కత్తుల రాజ్ కుమార్, శేఖర్ గౌడ్, దుర్గయ్య మరియు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, డిసెంబర్ 17 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్ లో సుమారు 50 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు, బాబానగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీలో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, నెమలి రవి, రాపోలు సతీష్, కుంటి కృష్ణ, జలగం శ్రీనివాస్, నాగరం బాబు, పీరు నాయక్, ఉస్మాన్, కర్రె శంకర్, మసూద్, అహ్మద్, మెండ రఘు, శంకర్ రెడ్డి, హనుమండ్ల విజయ్, సనాల రవి, వెంకట్, భాస్కర్, రమేష్ నాయక్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవస్థానంలో నిత్యాన్నదానం



**అల్వాల్, డిసెంబర్ 17 (నినాదం):** అయ్యప్ప దేవస్థానం బొల్లారం మహా బిక్ష అన్నదానం జనవరి 20 26 ఒకటవ తారీకు వరకు కొనసాగుతున్నదని అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన ప్రసాదంలో దాదాపు ప్రతిరోజు 700 నుండి 800 వరకు అయ్యప్ప భక్తులు పాల్గొంటారని ఆలయ ప్రాంగణం అయ్యప్ప భక్తుల చే సందడిగా ఉంటుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో తనదే పైచేయి

**ప్రజల మనసు గెలిచిన నాయకుడు**

**ప్రజాసేవలో సుదర్శన్ రెడ్డి పదిలం**



**కొడంగల్, డిసెంబర్,17(నినాదం):** ఎన్నికలు ఏవైనా గెలుపోటములు సహజంగానే వింటుంటాం, చూస్తుంటాం. కానీ నామినేషన్ వేసిన ప్రతిసారీ గెలవడమంటే ఆషామాషీ కాదు. అందులోనూ పంచాయతీ ఎన్నికల్లో అసలే సాధ్యపడదు. ప్రతీగ్రామంలో ఒకరిని మించి మరొకరు ఉంటారు. ప్రజలు ఒక్కొక్కరికీ ఒక్కోసారి అవకాశం కల్పిస్తుంటారు. కానీ నామినేషన్ వేసిన ప్రతిసారీ గెలవడమంటే ఊహకందని విషయం. అది జరగాలంటే భగవంతుడే వారిని ఇక్కడికి పంపించి ఉండాలి తప్ప మరొకటి కాదు. అలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. అలా ప్రతీసారీ గెలిచిన నాయకుడు మాలీపటేల్ సుదర్శన్ రెడ్డి ఒకరు. వివరాల్లోకి వెళితే.... కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండల పరిధిలోని బురాన్ పూర్ గ్రామానికి చెందిన మాలీ పటేల్ సుదర్శన్ రెడ్డి సత్యవతి –శ్రీనివాస్ రెడ్డి లో సంతానం. ఈయన సోదరుడు విష్ణువర్ధన్ రెడ్డి. సుదర్శన్ రెడ్డి కి వారసత్వ రాజకీయాలు అసలే లేవు. ఆయన సోదరుడు విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తుంటారు. సుదర్శన్ రెడ్డికి 21 సంవత్సరాల వయస్సు లో మొదటిసారి ఓటుహక్కు వచ్చిన సందర్భంలో (2001) లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వార్డు నెంబర్ గా పోటీ చేసి గెలుపొందారు. అక్కడి నుంచి మొదలైన రాజకీయ జీవితం ఇప్పటి వరకూ క్రమం తప్పకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా పేరొందాడు. వార్డునెంబర్ పదవీ కాలం ముగిసిన వెంటనే జరిగిన నీటి వినియోగ దారుల సంఘం ఆయకట్టు ఛైర్మన్ (2006) కోసం జరిగిన ఎన్నికల్లో ఆయకట్టు సంఘం ఛైర్మన్ గా విజయం సొంతం చేసుకున్నారు. అనంతరం ఆదర్శ రైతు గా ఎన్నికై రైతుల పక్షాన నిలిచి ప్రజా క్షేత్రంలో తన పేరును పదిలపరుచుకున్నాడు.

**భారీ మెజారిటీతో ఎంపిటిసిగా (2019)**

2019 లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసి వికారాబాద్ జిల్లాలోనే అత్యధిక మెజారిటీ 600 పై చిలుకు ఓట్లతో గెలుపొందిన నాయకుడుగా వికారాబాద్ జిల్లాలో తన పేరు సంపాదించుకున్నాడు. ఎంపిటీసి గెలుపొందిన సుదర్శన్ రెడ్డి వైస్ ఎంపిపి గా, ఎంపిటిసి లో ఫోరం బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు గా మండల స్థాయి రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.

**ఇప్పుడు సర్పంచ్‌గా..**

అలా మొదలైన రాజకీయ జీవితం నిన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా ఊరి ప్రజలు పట్టం కట్టారు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే అధికార, ప్రతి పక్ష పార్టీ లో పెద్దలు ఊరి పెద్దల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నికకు తెరలేపగా అక్కడ కూడా అందరినోట సుదర్శన్ రెడ్డి పేరు వినబడింది. ఏకగ్రీవ సర్పంచ్ గా గ్రామ ప్రజలు సుదర్శన్ రెడ్డి పేరును నిర్ణయించగా మింగుడు పడని అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ఇలాకాలో ఉన్న మేమే గెలుస్తామని, ఏకగ్రీవానికి తావులేదనీ, ఎన్నికలు జరగాల్సిందేనని ఎన్నికలకు జెండా ఊపారు. సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాలిపటేల్ సుదర్శన్ రెడ్డి అధికార పార్టీ నాయకుల ఎత్తుగడలను చిత్తు చేసి, ఎన్నికల్లో న్యాయబద్ధంగా విజయఢంకా మోగించారు. ఏకగ్రీవమైనా, ఎన్నికలు జరిగినా ప్రజలు సుదర్శన్ రెడ్డి వైపు ఉండడంతో అధికార పార్టీ నాయకులకు చెంపదెబ్బ కొట్టినంత పనైంది.

**కలుపుగోలు తనం –సేవాభావం**

పోటీ చేసిన ప్రతిసారీ తనను గెలపించడమంటే ఇలాంటి అవకాశాలు చాలా అరుదుగా ఉంటాయని సుదర్శన్ రెడ్డి అంటున్నారు. ఎన్నికలు ఏవైనా ఊరి ప్రజల సేవ చేయడమే తన ప్రధాన కర్తవ్యం అని సుదర్శన్ రెడ్డి అంటున్నారు. తనను నమ్ముకున్న ప్రజలకు అందుబాటులో ఉండడం, అందరితో కలిసిపోవడం తన వ్యక్తిత్వం అంటున్నారు సుదర్శన్ రెడ్డి. ప్రజలు ఇన్ని సార్లు అవకాశాలు కల్పిస్తున్నారంటే ఊరి ప్రజలకు తన సేవలు మరింత అవసరమున్నాయని ఆయన అంటున్నారు. ప్రజాసేవలో రాజీపడే ప్రసక్తే లేదని, పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయడంలో మరింత బాధ్యతాయుతంగా పని చేస్తానని సుదర్శన్ రెడ్డి తన అభిప్రాయాన్ని తెలిపారు.

## ఘనంగా కాశీ విశ్వేశ్వర స్వామి 17వ వార్షికోత్సవ వేడుకలు

**ప్రత్యేకపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్**




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ -1 లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కాశీ విశ్వేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐక్యతతో కాలనీ వాసులంతా ఒక్కతాటిపై ఉంటూ కాలనీ అభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధికి పాటుపడుతుండటం సంతోషకరమైన విషయమని, ఆ కాశీ విశ్వేశ్వర స్వామి దయా, కృపా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.శంకర్, జి.భారతీ, టి. శివరామిరెడ్డి, దేవాలయ కోశాధికారి పి.రాము, లక్ష్మీ మోహన్, కాలనీ వాసులు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, సమ్మయ్య నేత, తోకల నగేష్ రెడ్డి, మధు, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, కుంట వేణు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

**కార్పొరేటర్ శ్రావణ్ స్వామి**



**అల్వాల్, డిసెంబర్ 17 (నినాదం) :** అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని కార్పొరేటర్ శ్రావణ్ అధికారులకు తెలిపారు. మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ స్వామి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సర్దార్ పటేల్ నగర్ లో నూతనంగా దాదాపు 18 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టినటువంటి స్టామ్ వాటర్ డ్రైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ వరద నీటి ప్రభావాన్ని తగ్గించడానికి సర్దార్ పటేల్ నగర్ లో అనేక పనులు చేశామని స్ట్రీట్ నెంబర్ 4లో సైతం రోడ్డు పైన ఉన్నటువంటి కొన్ని ఇళ్లకు భారీ వర్షం పడినప్పుడు నీరు వస్తుండడంతో ఈ పని చేపట్టామని కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి పనులకు వల్ల వర్షం యొక్క ప్రభావం చాలావరకు తగ్గిందని అన్నారు. సరస్వతి నగర్ మరియు మారుతి నగర్ లో నూతనంగా చేపట్టినటువంటి బోర్వెల్ మరియు బోర్వెల్ మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, ఏఈ నవీన్, రమేష్, షాలిని, బుజ్జి, నవీన్, రాములు, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్ 17( నినాదం):** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ పార్కు లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిఅల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్‌లో ఆటో స్టాండ్ సమీపంలో అభివృద్ధి చేసిన పార్క్‌తో పాటు పార్క్‌లో రూ.17 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూదేవి నగర్ తో పాటు పరిసర కాలనీల ప్రజలకు ఈ పార్క్ ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా వాకింగ్, వ్యాయామం కోసం ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, సురేష్, జనార్ధన్. స్థానిక కాలనీ వాసులు రామ్ రెడ్డి ,బాబురావు , సత్యనారాయణరెడ్డి చంద్రారెడ్డి, సురేష్ రెడ్డి ,శ్రావణ్ కుమార్, ఆర్టికల్చర్ అసిస్టెంట్ భాస్కర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ సేవా ప్రస్థానంపై కరపత్రాల పంపిణీ




**చేవెళ్ల, డిసెంబర్ 17(నినాదం):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతి సేవలో వందేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని చేవెళ్ల వివేకానంద కళాశాల ఏబీవీపీ విద్యార్థులు బుధవారం చేవెళ్లలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచుతూ.. సమర్థ భారత నిర్మాణ భావనను ప్రజలకు వివరించారు. ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభమై రాజకీయాలకు అతీతంగా సమాజ శ్రేయస్సే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నదని తెలిపారు. భారతీయ సంస్కృతి, సామాజిక సమరసత, స్వావలంబన, దేశభక్తి వంటి విలువలపై ప్రజలకు వివరించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను వివరించడంతో పాటు సమాజంలో ఐక్యత అవసరమని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో కరపత్రాల పంపిణీ, చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమాలకు స్థానికుల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు

## జవహర్‌నగర్‌ను నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయండి

**జవహర్‌నగర్ కార్పొరేటర్ల సీట్లను బీసీలకే కేటాయించాలి**

**మారోజు సోమాచారి**



**జవహర్ నగర్, డిసెంబర్ 17 (నినాదం):** బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ సర్కిల్ లో రెండు లక్షల పైచిలుకు జనాభా నివసిస్తుంటే జిహెచ్ఎంసిలో కలిపిన తదనంతరం కేవలం రెండు డివిజన్ లుగా చేయడాన్ని నిరసిస్తూ జిహెచ్ఎంసి జవహర్ నగర్ డిప్యూటీ కమిషనర్ కు జవహర్ బీసీల ఐక్యవేదిక బీసీ జేఏసీ కార్యవర్గం కలిసి బుధవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం బీసీ జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి మాట్లాడుతూ అగ్రకులాల కుట్రలో భాగంగానే విస్తీర్ణంలోనూ జనాభాలో ను ఎక్కువగా ఉండే జవహర్ నగర్ నూ కేవలం రెండు డివిజన్ లుగా ఏర్పాటు చేయడం తగదన్నారు. రెండు డివిజన్లను నాలుగు డివిజన్లకు పెంచాలని , ఇప్పుడు నివసిస్తున్న జనాభా ను పరిగణలోకి తీసుకొని జనాభా ప్రాతిపదికన కార్పొరేటర్ల సీట్లను బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, లలిత యాదవ్, బిసి. జేఏసీ సలహాదారులు కారింగుల రాజు, కొండల్ ముదిరాజ్ , రంగుల శంకర్ , కోటేష్ గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు బండ కింది ప్రసాద్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి శనిగరం నరసింహ, కోశాధికారి రేగోటి సురేష్ , శివాజీ నగర్ పద్మశాలి అధ్యక్షులు సత్యనారాయణ, బీసీ జేఏసీ కార్యదర్శి ఆంజనేయులు చారి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రత్యేకపూజలు**



**అల్వాల్, డిసెంబర్ 17( నినాదం):** అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు శ్రీ యాదగిరి గౌడ్ స్వామిఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్, ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజ మహోత్సవంలో అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి పాటలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగి ఆత్మాత్మిక త సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి మహా పడిపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి, శాంతి భావాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, నియోజక వర్గం నిరంతర అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ యాదగిరి గౌడ్ కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్ నాయకులుమల్లేష్ గౌడ్, రాజేందర్, విజయ్ శేఖర్, మహేందర్ ,శ్రీ శరణగిరి, శ్రీ శోభన్ బాబు, శ్రీ సురేష్, శ్రీ మోసిన్, శ్రీ అరుణ్, శ్రీ ప్రశాంత్ రెడ్డి,ప్రేమ్ కుమార్, సురేష్ ,తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం




**కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జి హెచ్ ఎం సి ద్వారా నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి రాజీవ్ కల్ప పరిధిలోని బ్లాక్ నంబర్లు 90, 96,80, 85,70, 78,65 ,70, 40, 51, 49 ,54 పోచమ్మ గుడి వరకు ప్రాంతాలను స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, సూరారం కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి జిహెచ్ఎంసి పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కరిస్తా..



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సూరారం డివిజన్ పరిధిలోని గణేష్ ఎనక్లేవ్ లో ఏర్పడినటి డ్రైనేజీ సమస్యకు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ విచ్చేసి కాలనీ సభ్యులతో సమక్షించి సమస్యను తెలుసుకున్నారు. వర్షం పడిన ప్రతిసారి డ్రైనేజ్ పైపులు లెవెల్స్ సరిగ్గా లేకపోవడం వల్ల డ్రైనేజీ నీళ్లు వెనక్కి వచ్చి ఇల్లులోకి చేరుతున్నాయని కాలనీ సభ్యులు పుప్పాల భాస్కర్ దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ సమస్యపై భాస్కర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకువెళ్లి అతి తొందరలో సమస్య పరిష్కారం మార్గాలు చూపిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య కూడా ఎమ్మెల్యే తీర్చినందుకు కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాలరాజు, సురేష్, సింహాచలం, శేషగిరి రావు, రామ్ రెడ్డి , రవి కుమార్, డేవిడ్ పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**భారీగా నమోదైన ఓటింగ్ శాతం... సింగపూర్ లో ప్రణవ్, వీణవంకలో కౌశిక్ రెడ్డి ఓటు వినియోగం...**







**జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం)**

హుజరాబాద్ నియోజకవర్గంలో మూడో విడత ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట, ఇల్లందకుంట వీణవంక మండల కేంద్రాలలో ఉదయం నుండే పోలింగ్ బూత్ లకు చేరుకున్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం.హుజురాబాద్. 20.37,జమ్మికుంట.15.62, వీణవంక. 20.06. సైదాపూర్. 24.28, ఇల్లందకుంట. 22.58 పోలింగ్ నమోదైంది. వీణవంక మండలం లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బైక్ పై తిరుగుతూ ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్నారు. వీణవంక మండల కేంద్రం లో సిపి గౌస్ ఆలం పోలింగ్ బూత్ లను పరిశీలిస్తూ పోలీసులకు పలు సూచనలు చేస్తున్నారు. జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండల కేంద్రాలలో ఉదయం నుండే పోలింగ్ బూతుల వద్ద అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి ఓటు వస్తే ఎందుకు బారులు తీరారు. వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు తోపాటు వారి తల్లిదండ్రులు సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు. యాప్ టీవీ అధినేత పాడి ఉదయానంద రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. 11 గంటల సమయంలో హుజురాబాద్ లో 58.51, జమ్మికుంట లో 49.16, వీణవంకలో 54.8, సైదాపూర్ లో 57.4 2, ఇల్లందకుంట లో 58. ఒకటి రెండు పోలింగ్ శాతం నమోదు అయింది. కాగా విలాసాగర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాచపల్లి వంశీ పోలింగ్ బూత్ కు సమీపంలో 28,500 తన దగ్గర ఉంచుకోగా పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో పట్టుబడ్డ 50వేల రూపాయల నగదును పోలీసులు తీసుకొని కేసు నమోదు చేశారు. హుజురాబాద్ మండలం సింగపూర్ మండల ప్రాథమిక పాఠశాలలో రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పల్లెల్లో ప్రజలు భారీగా ఓటింగ్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం పోలింగ్ ముగిసిన తర్వాత హుజరాబాద్ లో 85.6%, జమ్మికుంటలో 82.1% వీణవంకలో 83.39% సైదాపూర్ లో 87.46% ఇల్లందకుంటలో 85.35% నమోదు అయ్యింది.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**మొదటిసారి ఓటు వేయడం సంతోషంగా ఉంది.. రవళి**

**ఓటు హక్కును వినియోగించుకున్న 90 ఏళ్ల వృద్ధురాలు**






**జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం)**

హుజరాబాద్ నియోజకవర్గంలో మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఓటు హక్కు వజ్రాయుధమని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మొదటిసారి ఓటు వేసిన రంపిస రవళి అన్నారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రంపిస రవళి మొదటిసారి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సందర్భంగా రవళి మాట్లాడుతూ, మొదటిసారి ఓటు వేయడం సంతోషంగా ఉందని నేతల తలరాత మార్చేది ఓటు హక్కు అని అలాంటి ఓటును మొదటిసారి సర్పంచ్ ఎన్నికల్లో వేయడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. అలాగే నడి కూడా మండలం వరి కోల్ గ్రామంలో అనంతుల పెద్ద వీరలక్ష్మి (90) వృద్ధురాలు తన మనవడి సహాయంతో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న చాలామంది వ్యక్తులు ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపని ఈ రోజుల్లో నడవడానికి కూడా కష్టంగా ఉన్న వృద్ధురాలు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసి నేటి యువతకు ఆమె ఆదర్శంగా నిలిచింది. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## వాకర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వెల్ది సర్పంచి

# కిషన్ రావుకు ఘన సన్మానం

**కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం)**

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్స్ గౌరవ సలహాదారైన పెంచాల కిషన్ రావు, మానకొండూరు మండలం. వెల్ది గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా బుధవారం రోజన ఉదయం అంబేద్కర్ స్టేడియంలో తోటి వాకరైనా కిషన్ రావు దాదాపు స్టేడియంలో గత 15 సంవత్సరాల నుంచి వాకింగ్ చేస్తూ, వాకర్స్ అందరితో స్నేహభావంగా ఉంటూ సమాజ సేవ చేస్తూ కష్టసుఖాలలో తోడు ఉండే కిషన్ రావు వెల్ది గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనందుకు వాకర్స్ ఆధ్వర్యంలో పూలమాల, శాలువా, పుష్పగుచ్ఛాలతో వాకర్స్ అందరూ కలిసి పెద్ద సంఖ్యలో సన్మానం చెసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు అన్నమనేని సుధాకర్ రావు, గుడిపాటి రమణారెడ్డి, బూర జగదీశ్వర్ గౌడ్, కుమార్ మహర్షి, తిరుపురం సత్తన్న , వేల్పుల వెంకటేష్, దాసరి అశోక్, బండవరం సుమన్, సూర శ్రీనివాస్ యాదవ్, గంగ తిరుపతి, సాయన్న గౌడు, వేముల లక్ష్మీనారాయణ, ఎర్రవెల్లి చంద్రన్న, మిర్యాల శ్రీధర్ రెడ్డి, ఆడెపు కమలాకర్, పెద్ది శ్రీనివాస్, ఎల్లయ్య, రాజేందర్ రావు, నాగేంద్ర చారి, వాకర్స్ పాల్గొన్నారు.



# సుడా చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రులను కలిసిన కొత్త సర్పంచులు

**కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం)**

ఇటీవల గెలిచిన కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లను కలిశారు.మంత్రులు గెలిచిన సర్పంచులను అభినందించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పథకాలు అమలయ్యే విధంగా చూడాలని సూచించారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఏఏ గ్రామాలకు ఎన్ని నిధులు అవసరమో అంచనాలు రూపొందించి ఇవ్వాలని సూచించారు.సర్పంచుల గెలుపుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మంత్రులను కలిసిన వారిలో చర్లభూత్కూర్, చామనిపల్లి,దుబ్బపల్లి బహదూర్ఖాన్ పేట్,జూబ్లీ నగర్, ఎలబోతారం,ఫకీర్ పేట్,చేగుర్తి, నల్లగుంట పల్లె సర్పంచులు ఉపసర్పంచులు ఇరుకుల్ల ఉప సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి,పంజాల స్వామి గౌడ్,నాయకులు పెంచాల లక్ష్మణ్ రావు,బుర్ర నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం)**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠ శాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.చాణక్యన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు.

డిసెంబర్ 15 న కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 14 బాలుర బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఎం.చాణక్యన్ 32,34 కిలోల విభాగంలో బంగారు పథకం సాధించి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనాడు.రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలోని బాక్సింగ్ హాల్ లో డిసెంబర్ 18 నుండి 25 వరకు తేదీలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్ , హనుమంతరావు. ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థని, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను అభినందించారు.



# ఉద్యోగుల రాజ్యాంగబద్ధమైన హక్కు పెన్షన్

**టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు**

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం)**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీపీసీఏ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల కేశవ రెడ్డి, ఎలదాసరి లింగయ్య గార్లు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ , ఆర్డీవో మహేష్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో కీర్తి శేషులు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పెన్షన్ అనేది భిక్ష కాదని, దయా దాక్షిణ్యం కాదని, 30–35 సంవత్సరాలు ప్రజాసేవ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో సామాజిక–ఆర్థిక భద్రత కల్పించే హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసిందని తెలిపారు. పెన్షన్ వ్యవస్థను పునరుద్ధరింపజేసిన నకారా న్యాయపోరాటానికి జిల్లా పెన్షనర్ల సంఘం మరియు తెలంగాణ ఎన్జీవోల సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నేటి కలియుగంలో పెన్షనర్లు ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు సమిష్టి పోరాటం అవసరమని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథులుగా మాట్లాడిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , ఆర్డీవో మహేష్ కుమార్ మాట్లాడుతూ, తమ వద్దకు సీనియర్ సిటిజన్లకు సంబంధించిన అనేక కుటుంబ, ఆర్థిక సమస్యలు, మోసాలకు సంబంధించిన కేసులు వస్తున్నాయని, పెన్షనర్లు ఎవరినీ అతిగా నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నరసయ్య, జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి కాళీచరణ్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఏ.ఎం. హమీద్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుద్దాల రాజయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ అర్విందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, హజ్జర్ భరద్వాజ్, చల్ల మోహన్ రెడ్డి, నాగుల రాజారామ్, ఆదిరెడ్డి లక్ష్మీరాజం, నరసింహ చారి, మక్సుద్ మీర్జా, సత్తయ్య, ఎల్లయ్య, పద్మారావు, రాజయ్య, లచ్చిరెడ్డి, సుధాకర్, లక్ష్మి, దయాకర్ రావు, భగవాన్ రెడ్డి, అమ్మ రాజయ్య, నరసయ్య, మహమ్మద్ అజ్జర్ అలీ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దాదాపు 800 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో 80 మంది సీనియర్ సిటిజన్లను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. పెన్షనర్లకు భోజన సదుపాయాలు, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఘనంగా గౌరవించినందుకు టీఎన్జీవోల సంఘానికి పెన్షనర్ల సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్షనర్ల సమస్యలపై, హెల్త్ కార్డుల సాధనకు పోరాటం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి**

**హుజురాబాద్ లో పెన్షనర్స్ డేకు హాజరైన ఎమ్మెల్సీ**

**జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం)**

పెన్షనర్ల సమస్యలపై, పెన్షనర్లకు హెల్త్ కార్డుల కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి ఒత్తిడి తెచ్చి సాధిస్తామని వరంగల్ – ఖమ్మం – నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో పెన్షనర్స్ డే నిర్వహించారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తాను కూడా ఎమ్మెల్సీగా పోటీ చేసే ముందు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసానని, తనుకూడా ఒక విశ్రాంత ఉద్యోగినే అని, పెన్షనర్ నే అని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసు పెంచిన తర్వాత 2024 నుండి చాలా మంది ఉద్యోగ విరమణ చేస్తున్నారని తెలిపారు. కానీ ప్రభుత్వం నుండి వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడం లేదని, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని, మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వారందరికీ ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు. పెన్షనర్లు ఐక్యతతో, సమన్వయంతో పనిచేసి తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. తాను పెన్షనర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చిస్తామని, ఒత్తిడి తెస్తామని శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేసారు. ఉస్మాన్ పాషా, గంజి జయవర్ధన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ యూనిట్ చేపడుతున్న కార్యక్రమాలు తెలుసుకున్న శ్రీపాల్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు.




**92 మంది పెన్షనర్లకు సన్మానం**

పెన్షనర్స్ డే సందర్భంగా 92 మంది పెన్షనర్లకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ లో పెన్షనర్స్ డే లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని, మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ హుజురాబాద్ యూనిట్ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ పాషా, ప్రధాన కార్యదర్శి గంజి జయవర్ధన్, ఉపాధ్యక్షులు కోయల్కర్ దుర్గాజి, మేడిశెట్టి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు వి. లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు కె ప్రభాకర్, జె రామ్ రెడ్డి, జి రాజయ్య, పి లక్ష్మీనారాయణ, గణపతి రెడ్డి, కాసర్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బీసీల హవా

**ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్ల కంటే రెట్టింపు సీట్లలో బీసీల విజయం**

**బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి హర్షం**

**కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం)**




జనరల్ సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల్లోను బీసీలు సత్తా చాటి గెలుపొందడం రాజకీయంగా బీసీల ముందడుగుకు శుభ సూచకంమని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి అన్నారు.స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో,ప్రమోషన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా అమలుకు పోరాడాలని ఆయన కోరారు. మూడు విడుతల పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల కంటే రెట్టింపు స్థానాల్లో బీసీలు విజయం సాధించడం,బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యానికి, నిదర్శనం అని చెప్పారు. పంచాయతీ బీసీ రిజర్వేషన్ స్థానాల్లో సర్పంచులుగా,ఉప సర్పంచులుగా,వార్డు సభ్యులు గా అలాగే జనరల్ స్థానాల్లో ధీటుగా నిలబడి విజయాన్ని సాధించిన సర్పంచ్,వార్డ్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బీసీలకు పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని,బలహీనవర్గాలకు బలహీనమైన జీవోలు ఇవ్వడంతో,అట్టి జీవోలు కోర్టుల్లో నిలబడక,కేంద్రం పార్లమెంట్లో ఆమోదించక,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్దంగా షెడ్యూల్ 9 లో చేర్చకపోవడం,రిజర్వేషన్ల అమల్లో జాప్యంతో కేంద్రం నుండి గ్రామాల అభివృద్ధికి రావాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధులు 2024, 25,26 సం నిధులు 3000 కోట్లు మార్చి వరకు రద్దవుతాయని కుంటి సాకు చూపి ,రెండు కోట్లకు పైపడిన బీసీలకు రిజర్వేషన్ల అమలులో గొంతు కోశారని,చివరకు 46 జీవోతో పాత రిజర్వేషన్లు 23 శాతం ఇవ్వకుండా,కేవలం 17 శాతం రిజర్వేషన్లకే పరిమితి చేసి బీసీలకు సర్పంచ్,వార్డ్ సభ్యులకు రిజర్వేషన్లు ప్రకటించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని యాదగిరి తన ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు కేవలం 17 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికి,బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో ,జనరల్ స్థానాల్లో కూడ గెలుపొంది రెట్టింపు స్థానాలను కైవసం చేసుకోవడం బీసీ వర్గానికి గర్వకారణమని అన్నారు.చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా,శాస్త్రీయంగా 42 శాతం స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సాధించెంత వరకు బీసీ ప్రజాప్రతినిధులు ఉద్యమాన్ని ఉదృతం చేయాలని,తెలంగాణ రాష్ట్ర సాధన లాగ బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడేలాగా కృషి చేయాలని నూతనంగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాతరాజు యాదగిరి కోరారు

# వికసిత భారత్‌కు వికసిత శ్రీరామ్ అని పేరు పెట్టండి

**మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 17 వినాదం**



అవినీతిని నిలువరించేందుకు, పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం.. నిరుపేద వర్గాల ప్రజలు ఆకలితో అలమటించకూడదని ఆహార భద్రత చట్టం.. విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యా హక్కు చట్టాన్ని, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని యూపీ ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి డీ సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోనియా గాంధీ ఆలోచన, మన్మోహన సింగ్ దార్శనికత తో జాతిపిత మహాత్మ గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేశారన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టం రూపొందించారన్నారు స్వాతంత్ర్యం కోసం అహింసాయుతంగా పోరాటం చేసిన మహాత్మ గాంధీ స్మరించుకోవడం అందరి బాధ్యత.. గుర్తు చేశారు రెండు దశాబ్దాల కాలంలో ఉపాధి కల్పించడంతోపాటు, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టారన్నారు హరిత హారం గుంతలు తీయడం, వైకుంఠ ధామాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, పాఠశాలల్లో టాయిలెట్స్, అంగన్వాడీ భవనల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణాలు అన్ని ఉపాధి హామీ పథకం నిధులే ఆధారం. ఉపాధి హామీ పథకం దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు గతంలో 100 రోజులు పని దినాలు కల్పించారు.. ప్రస్తుతం 125 దినాలు గా పెంచటం పై హర్షం ప్రకటిస్తున్నామన్నారు గతంలో వ్యవసాయ రంగానికి కూడా ఉపాధి హామీ అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయడంతో కులీలకు పని లభించడంతో పాటు, రైతులకు మేలు జరుగుతుందన్నారు వ్యవసాయానికి అనుసంధానం చేసి ఉపాధి హామీ పథకానికి మార్పులు చేసి, అమలు చేయాలన్నారు దేశ స్వాతంత్ర్యం కోసం మార్గదర్శనం చేసిన మహోన్నతుడు మహాత్మ గాంధీ అన్నారు ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చాలనే ప్రతిపాదన సరి కాదన్నారు కేంద్రం గతంలో ఉపాధి హామీ పథకానికి 100 శాతం నిధులు కేటాయించింది. ప్రస్తుతం కేంద్రం 60శాతం రాష్ట్రం 40 శాతం కేటాయించాలని ప్రతిపాదించడంతో రాష్ట్రాల పై భారం పెరిగి,నిధుల కొరత ఉపాధి హామీ పథకం అమలుకు ఆటంకంగా మరే ప్రమాదం ఉందన్నారు యూపీఏ ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం, రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీలకు హక్కుగా లభిస్తున్నాయన్నారు ప్రజల గుండెల్లో ఉన్న నెహ్రూ పేరు తుడిచివేయాలని మోదీకి నెహ్రూ పై ఈర్ష్య ఉండేది.. ఇప్పుడు మహాత్మ గాంధీ పై పడ్డారన్నారు. మేము శ్రీరాములవారి ఆరాధకులమే..జగిత్యాల జిల్లాలో కోదండ రామాలయం నిర్మాణం చేపట్టమన్నారు వికసిత భారత్ రాముడి పాలన అనుసరిస్తుందని భావిస్తే వికసిత భారత్ కు వికసిత శ్రీరామ్ అని పేరు పెట్టండన్నారు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మరింత మెరుగు పర్చేందుకు కృషి చేయండి.. పేరు మార్చడంతో ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఏమి లేదన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం)**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. జమ్మికుంట మండలం మాచినపల్లి జగ్గయ్యపల్లి గ్రామాల్లో కౌంటింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. వీణవంక మండలంలోని రెడ్డిపల్లి చల్లూరు మామిడాలపల్లి కౌంటింగ్ విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులు లేదా ఏజెంట్ల సమక్షంలో నిష్పక్షపాతంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడించే వరకు ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా కౌంటింగ్ సజావుగా సాగే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రికార్డ్ మెజార్టీ సాధించిన కాళేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి



మహాదేవపూర్. డిసెంబర్ 17 ,(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లామూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహాదేవపూర్ మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో బీఆర్ఎస్ అభ్యర్థి వెన్నపు రెడ్డి మోహన్ రెడ్డి రికార్డ్ మెజార్టీతో గెలుపొందారు. కాళేశ్వరంలో అధికార కాంగ్రెస్,బిజెపి, పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థిలు పోటీ చేయగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మోహన్ రెడ్డి బరిలో నిలిచారు. గ్రామంలో 27వందల పై చిలుకు ఓటర్లు ఉండగా 2315 ఓట్లు పోలుకాగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి కి 1497 ఓట్లు పడడంతో జిల్లాలోనే భారీ మెజార్టీ సాధించిన అభ్యర్థిగా మోహన్ రెడ్డి రికార్డు సాధించారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలలో కాళేశ్వరం ,అన్నారం, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందడంతో పార్టీలో సంబరాలు జరుపుకున్నారు.

# ఓర్పుతో గొడవలకు తావివ్వకుండా ఎన్నికల నిర్వహణ



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం)** ఓర్పుతో చిన్న గొడవలకు తావివ్వకుండా పోలీసులు అంకితభావంతో పనిచేశారని, ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి చెప్పారు. సర్పంచ్ ఎన్నికలు నామినేషన్ ప్రక్రియ మొదలుకొని చివరి విడత కౌంటింగ్ వరకు మూడు విడతల ఎన్నికల్లో అభ్యర్థులు నువ్వా నేనా అన్న ఆవేశం, ఉద్వేగంతో పోటీపడుతున్న పరిస్థితుల్లోనూ జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి సమర్థ నాయకత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా నిర్వహించడంలో పోలీసు అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. అత్యంత సున్నితమైన ఎన్నికల వాతావరణంలోనూ సహనం, ఓర్పు, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ, చిన్న గొడవకు కూడా తావివ్వకుండా, గ్రామగ్రామాన ప్రజాస్వామ్యాన్ని కాపాడిన పోలీసుల సేవలు జిల్లాకు గర్వకారణమని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా భార్యా పిల్లలకు దూరంగా ఉంటూ, తీవ్రమైన చలి, వర్షం, ఎండను లెక్కచేయకుండా, పగలు రాత్రి తేడా లేకుండా ఎన్నికల్లో చెక్‌పోస్టులు, రాత్రి గస్తీ, పోలింగ్ కేంద్రాల భద్రత, కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించిన పోలీసు బలగాల అంకితభావం వల్లే జిల్లా అంతటా ఎన్నికలు విజయవంతంగా ముగిశాయని ఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు, రాత్రి గస్తీ, ముందస్తు చర్యలు, నిరంతర నిఘా వంటి చర్యలతో ఏ చిన్న సంఘర్షణ కూడా పెద్ద సమస్యగా మారకుండా నియంత్రించగలిగామని ఆమె స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పండుగను శాంతియుతంగా జరిపేందుకు తమ కుటుంబ సంతోషాన్ని పక్కనపెట్టి విధుల్లో నిలిచిన ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది పట్ల నాకు అపారమైన గౌరవం ఉందని, మీ త్యాగం, ఓర్పు, కర్తవ్యనిష్ఠే ఈ ఎన్నికల విజయానికి మూలమని చెప్పారు. ప్రజల భద్రత కోసం మీరు చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని, అలాగే ఎన్నికల నిర్వహణలో వనపర్తి జిల్లా పోలీసుశాఖకు సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, ఇతర శాఖలకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు, ప్రజల సమన్వయమే జిల్లాలో శాంతియుత ఎన్నికలకు బలమైన పునాదిగా నిలిచిందని, భవిష్యత్తులోనూ ప్రజల కోసం, ప్రజాస్వామ్యం కోసం ఇదే అంకితభావంతో సేవలందిస్తామని ఆమె స్పష్టం చేశారు

# మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

## -ఎన్నికల అథారిటీ కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం):**
వనపర్తి జిల్లాలోని ఐదు మండలాల్లో బుధవారం జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వనపర్తి జిల్లాలో మూడో విడత పోలింగ్ జరిగిన పానగల్, పెబ్బేరు, శ్రీరంగాపూర్, చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, సాధారణ ఎన్నికల పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ కంట్రోల్ రూమ్ నుండి మాత్రమే కాకుండా శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, శ్రీరంగాపూర్ మండల కేంద్రం, పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుచున్న ప్రక్రియను పరిశీలించారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ భద్రతలు కట్టుదిట్టం చేశారు. కంచిరావు పల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిరభ్యంగా వినియోగించుకోవాలని తెలి పారు. మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. మూడో విడతలో పోలింగ్ జరిగిన పానగల్, పెబ్బేరు, శ్రీరంగాపూర్, చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో మొత్తం కలిపి 1,11,357 ఓట్లు పోల్ కాగా 85.55% వోటింగ్ పర్సంటేజీ నమోదయిందని చెప్పారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వెంట ఉన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

## -ఆర్డీఎస్ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం):**
బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఆర్డీఎస్ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆమె పలు విషయాలను వెల్లడించారు. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారత్ సహకారం కోసం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ జిల్లాల్లో బాల్య వివాహ నిర్మూలన కోసం కృషి చేస్తున్న రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కి జిల్లా వ్యాప్తంగా అన్ని విభాగాలు, సంస్థలను సమన్వయం చేసుకుంటూ పూర్తి మద్దతు తీసుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఢిల్లీలో జరిగిన బాల్య వివాహ ముక్త భారత్ తొలి వార్షికోత్సవం సందర్భంగా మహిళ, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి వందరోజుల కార్యాచరణ ప్రణాళికలను ప్రారంభించారని ఆమె చెప్పారు. భారతదేశం బాల్య వివాహ నిర్మూలనలో ముందంజలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపారని చెప్పారు. స్పష్టమైన విధానాలు, నిరంతర చర్యలు గ్రామీణ స్థాయిలో కృషికి దేశం బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా ముందుకు సాగుతున్నదని చెప్పారన్నారు. భారత ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వంద రోజుల ప్రచారాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి సామాజ స్థాయి మార్పును కనిపించే విధంగా తీసుకురావాలని చెప్పారన్నారు. దీనికి ప్రతిస్పందనగా తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పాఠశాల విద్య సాక్షరత శాఖ, ఉన్నత విద్యాశాఖలోని సిబ్బంది, అధికా రులు ఈ ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని ఆదేశించిం దన్నారు. వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో బాల్య వివాహాల పోరాటం ఎంతో చురుకుగా ఉందని, ఇందులో అందరూ భాగస్వామ్యం కావడం గర్వకా రణంగా ఉందన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ దేశంలో పిల్లల రక్షణ కోసం పనిచేస్తున్న 250కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ అయినా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామి ఈ నెట్వర్క్ సమన్వయ కృషితో గత ఏడాది దేశవ్యాప్తంగా ఒక లక్షకు పైగా బాల్య వివాహాలను నివారించామని చిన్నమ్మ థామస్ చెప్పారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పంచాయితీ ఎన్నికలు


## -మండలంలో 80 శాతం పోలింగ్



**మహాదేవపూర్, డిసెంబర్ 17.(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో బుధవారం మూడో విడతగ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసా యి మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో 84.15% పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలో గాను ఎన్నికలు జరగగా అత్యధికంగా మద్దులపల్లి గ్రామపంచాయతీలో 94.59శాతం పోలవగా అత్యల్పంగా మహాదేవపూర్ లో 77.32% ఓట్లు పోలైనట్లు అధికారులు వివరించారు. ఈ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భూపాలపల్లి ఏ ఎస్ పి నరేష్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంకులు భారీ బందోబస్తు చేపట్టారు. ఉదయం ఏడు గంటలనుండి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలల్లో పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు.

# 21ఏండ్లకే 21కిలోమీటర్ల పోటీలో ప్రతిభ

## - అమెరికాలో పథకం సాధించిన బుర్ర లాస్యగౌడ్
## - అరుదైన ఐసీసీ కోచ్ లెవెల్ వన్ సర్టిఫికెట్ సొంతం
## - అభినందించిన అలాభామా యూనివర్శిటీ అద్యాపకులు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
21ఏండ్లకే 21కిలోమీటర్ల పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి అందరిని అబ్బురపరిచింది బుర్ర లాస్య గౌడ్..అమెరికాలోని అలాభామా స్టేట్స్ హన్స్ విల్ సిటీలో రాకెట్ సిటీ మారథాన్ 21 కిలో మీటర్ల విభాగంలో మెడల్ సాదించి అమెరికాలో పాల్గొన్న ఏకైక తెలంగాణ అమ్మాయి లాస్య గౌడ్...గతంలో లాస్య గౌడ్ అమెరికాలోని మీనాసోటా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు తెలంగాణ అండర్ 19 క్రికెటర్ పోటిలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి చరవాణి ద్వారా అభినందనందించారు. వీరితోపాటు బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జి ఎం అర్ ట్రస్ట్ ఛైర్మన్ గండ్ర గౌతమ్ రెడ్డి, సింగరేణి స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్స శ్రీనివాస్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పోక్కూరి చిన రాజయ్య, పూతల సమ్మయ్య క్రికెట్ కోచ్ శ్రీనివాస్ లు అభినందించారు.

# స్వర్గీయ బాణాల వెంకట రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

## -వాగ్దేవి విద్య సంస్థల ఛైర్మన్ వసంత వెంకటరెడ్డి

**కోదాడ/ నినాదం:** పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే తపనతో, పేద వర్గాలకు ఎల్లప్పుడూ బాసటగా నిలబడిన స్వర్గీయ బాణాల వెంకటరెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని వాగ్దేవి విద్యాసంస్థల ఛైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. వెంకట రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని రేస్ ఐఐటి, , రేస్ రెసిడెన్షియల్ బాలికల మరియు, వాగ్దేవి ఇంటర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందరర్భంగా వెంకట రెడ్డి సతీమణి విద్యాసంస్థల ఛైర్మన్ వసంత వెంకటరెడ్డి, కుమార్తె డాక్టర్ బాణాల స్వేఛ్ఛతో కలిసి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. వెంకట రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజు తో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త అన్నారు. .మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారు,తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకోని మ ృత్యువు ఆయనను కబలించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాది ఉయ్యాల నరసయ్య, డాక్టర్ సురేష్, నరసింహారావు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల అధికారులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా మూడో దశలో కాటారం, మల్హర్, మహా ముత్తారం, మహదేవపూర్ మండలాలలో జరుగుతున్న గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియను బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. గుర్తించిన 35 క్రిటికల్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం ద్వారా పర్యవేక్షిసున్నట్లు తెలిపారు. కాటారం మండలంలో 9, మహదేవపూర్ మండలంలో 15, మల్హర్ మండలంలో 11 మొత్తం 35 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. అలాగే 32 మంది సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన**

మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లోబాగంగా బుధవారం కాటారం మండలం సుందర్ రాజుపేట, కాటారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ శాంతియుతంగా, పారదర్శకంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కాటారం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లెక్కింపుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహాదేవపూర్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో ఎస్పీ సంకీర్త్ తో కలిసి పోలింగ్, ఓట్లు లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపిడిఓ, ఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి


## -అయ్యప్ప స్వామి పూజలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, మాల ధారణ పూర్వజన్మ సుకృతం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం బిఆర్ఎస్ నాయకులు చీర్ల విష్ణుసాగర్ స్వామి వనపర్తిలోని తన స్వగృహంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పూజలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలధారణ చేయడం పూర్వజన్మ సుకృతం అని, కలియుగ దైవం అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టాయిశ్వర్యలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి గురుస్వామి ముత్తుకృష్ణ, విష్ణు స్వామిని సన్మానించి గురుస్వాములచే తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్ స్వామి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, బాగ్యరాజ్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు

# ఓటరు భద్రతే మా తొలి బాధ్యత

## -జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం) :**
ఓటరు భద్రతే మా తొలి బాధ్యత అని, చట్టానికి అతీతంగా ఎవరూ లేరని జిల్లా ఎస్పీ సునీతారెడ్డి అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు వనపర్తి జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా కొనసాగాయని చెప్పారు. ఈ నేపథ్యంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపనగండ్ల, చిన్నంబావి, పానుగల్ మండలాలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునితా రెడ్డి స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో భద్రతా పరిస్థితులను సమీక్షించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి భద్రతను కల్పించామని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 %దీచీూ% (144 సెక్షన్) అమలు చేశామని, అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని అన్నారు. ఈ నిబంధనల ను ఉల్లంఘించే ప్రయత్నాలకు ఎలాంటి సడలింపులు ఉండవని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రత్యేక పోలీసు నిఘా నిరంతరం కొనసాగిందని చెప్పారు. అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు, బెదిరింపులు, ప్రలోభాలు, గందరగోళం సృష్టించే చర్యలకు తావివ్వబోమని, అవసరమైతే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టంగా తెలియజేశామన్నారు. ప్రజ లు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి ప్రజాస్వామ్య పండుగను ప్రశాంతంగా, ముగించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించారని జిల్లా ఎస్పీ అన్నారు.

# 27 ఏళ్లకే సర్పంచి పదవి

## -గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా
## -పాలవరం సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్



**కోదాడ/అనంతగిరి(నినాదం):**
27 ఏళ్లకే అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి నరేష్ గౌడ్ సర్పంచ్ గా గెలుపొందారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి,తన ప్రత్యర్థి పై 33 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అతి చిన్న వయసు 27 సంవత్సరాలు ఉన్నప్పటికీ తన గెలుపులో తన బంధువు ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి కీలకపాత్ర వ్యవహరించారు... సర్పంచ్ ఎంపికతో పాటు వార్డు మెంబర్ల ఎంపిక కూడా రవి దగ్గరుండి పర్యవేక్షించారు. రవి సర్పంచ్ తో పాటు మరో ఐదుగురు యువకులకు వార్డు మెంబర్లుగా అవకాశం ఇచ్చారు... యువతకు అవకాశం ఇచ్చి ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేశాడు... సర్పంచ్ తో పాటు యువకులు కూడా వార్డు మెంబర్లుగా ఉండటంతో గ్రామం మరింత అభివ ృద్ధి చెందుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు... తప్పనిసరిగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సర్పంచ్ నరేష్ గౌడ్ తెలిపారు.

# ప్రజలు ఆదరించి గెలిపించారు

## బొజ్జగూడెం తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ నీలాబాయి శ్రీనివాస్




**కోదాడ/అనంతగిరి (నినాదం):**
అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామ ప్రజలు ఆదరించి 215 మెజార్టీతో గెలిపించినం దుకు గ్రామ ప్రజలకు సర్పంచ్ గుగులోత్ నీలా బాయి ధన్యవాదాలు తెలి పారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.... పార్టీలకు అతీతంగా ప్రజల ఆదరిం చారని, తప్పనిసరిగా గ్రామ అభివ ృద్ధిలో నిరంతరం కృషి చేస్తానన్నారు. జిల్లాలోని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా పనిచేస్తానన్నారు. గ్రామంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

# పంచాయతీ ఎన్నికలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ



**మహదేవపూర్ డిసెంబర్ 17, (నినాదం)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పరిశీలించారు. ఎన్నికల కౌంటింగ్ హాలు ను, ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని రిటర్నింగ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపు విధానాన్ని పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులతో ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. మండలంలో 144 సెక్షన్ ఉందని ప్రజలు గుమ్మి కూడకుండా ఉం డాలని ప్రజలు పోలీసు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో ప్రజలు ఉండకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసిల్దార్ రామారావు, అడిషనల్ ఎస్పీ నరేష్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు పవన్ కుమార్, సాయి శశాంకు లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్న సంతర్పణ



**మునుగోడు డిసెంబర్ 17 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. బుధవారం 38వ.రోజు కావున అన్నసంతార్పణ నిర్వహించిన పొలెబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్న సంత ర్పణ కార్యక్రమము నిర్వహిం చడం వారి పూర్వ జన్మ సుకృతం అని వారి అద ృష్టంగా భావించారు.. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మన సారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో, అన్న సంతర్పణ నిర్వాహకులు. తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు పోలాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, వంగూరి శ్రీను, చెవగొని గణేష్ గౌడ్, కల్యాణ్ స్వామి, మీసాల శ్రీకాంత్, మార్గం శేఖర్, బందారాపు శివగౌడ్, మధగోని ప్రవీణ్ గౌడ్,అందొజు సన్నిధ్ చారి, అప్పిడి శేఖర్ రెడ్డి, బోడిగె భానుగౌడ్, మీసాల సురేష్, చెరుకు చైతన్య, చందుగౌడ్, తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, ఆలయం కమిటి మెంబెర్స్, దేవాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి పరిసర వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ కోప్షన్ సభ్యుడిని ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం)** వనపర్తి మాజీ మున్సిపల్ కోప్షన్ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అనంతరం ఇమ్రాన్ మిత్ర బృందం కూడా శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పుట్టినరోజు జరుపుకున్న యువ నాయకులు అఖిలేందర్ ను కూడా నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, బాగ్యరాజ్, చిట్యాల రాము, అనాపటి రాము, సూర్యవంశం మునికుమార్, అస్లాం, బొడ్డుపల్లి సతీష్, సిరివాటి శంకర్, అలీమ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన





## గాంధీ విగ్రహం ఎదుట బైఠాయింపు

**గోదావరిఖని, డిసెంబర్ 17 (నినాదం):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు దాసరి విజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి చౌరస్తాలోని గాంధీ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. దేశ్‌కీ బచావో.. మోడీకి హటావో అంటూ నినాదాలు చేశారు. వంద రోజుల జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు బిల్లునువెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, దాసరి విజయ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశానికి అవమానమని అన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపాధి హామీ పథకం లబ్ధిదారులంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, గట్ల రమేష్, ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, బాల్ రాజ్ కుమార్, మోహిద్ సన్నీ, గడ్డం రవి, అల్లి శంకర్, గుండేటి శంకర్, దూళికట్ట సతీష్, గడ్డం కృష్ణ, దాసరి సాంబమూర్తి, కళ్యాణి సింహాచలం, హమీద్, నజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 17(నినాదం):**



పెద్దపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీవల్లి సేవా సంస్థ తో పాటు మరో ఐదుగురు దాతలు కలిసి అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. పెద్దపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్యాన్న ప్రసాదం (బిక్ష ) లో భాగంగా బుధవారం శ్రీ వల్లి సేవా సంస్థ తో పాటు మరో ఐదుగురు దాతలు స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వల్లి సేవా సంస్థకు సంబంధించిన సేవకులు గత 23 రోజులుగా ప్రతినిత్యం స్వాములకు నిత్యాన్న ప్రసాదంలో సేవలు అందిస్తున్నారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఆదిరమ మరియు రంగు వాణి లు శ్రీవారి సేవ సంస్థ ఇన్చార్జిలుగా బాధ్యతలు నిర్వహిస్తూ సేవకులను సమన్వయం చేసుకొని ప్రతిరోజు వంతుల వారీగా సేవలందిస్తున్నారు. అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమంలో శ్రీ వల్లి సంస్థ సేవకులు అందిస్తున్న సేవలను ఆలయ నిర్వహకులు అభినందిస్తున్నారు.

# ముగిసిన స్థానిక ఎన్నికల సంగ్రామం

## మూడోవిడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 17 ( నినాదం):** మూడోవిడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం తో పంచాయతీ సంగ్రామం బుధవారంతో ముగిసింది. బుగ్గారం, ధర్మపురి, ఎండపెల్లి, గొల్లపెల్లి, పెగడపెల్లి, వెల్లటూర్ మండలాల్లోని 119 సర్పంచ్ స్థానాల్లో 2 ఏకగ్రీవం కాగా మిగిలిన 117 స్థానాల్లో మరియు 1088 వార్డుల్లో 187 వార్డులు ఏకగ్రీవం కాగా 901 వార్డులకుబుధవారం నిర్వహించిన ఎన్నికల్లో 79.64 శాతం ఓటింగ్ నమోదైంది. 6 మండలాల్లో మొత్తం 1,71,920 ఓట్లర్లుండగా 1,36,917 ఓట్లు పోలయ్యాయి. ఉదయం నుంచేఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునుటకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం నుంచి పోలింగ్ సరళి కనిపించింది. వృద్ధులు వికలాంగులు ఓటు హక్కు వినియోరీగించుకొనుటకు ఎన్నికల సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కేంద్రం లోకి సెల్ ఫోన్లు , వాటర్ బాటిల్స్ వంటి వ వస్తువులను పోలీసులు అనుమతించలేదు. కొన్నిచోట్ల పసి పిల్లలతో వచ్చిన బాలింతలు వాటర్ బాటిల్ అనుమతించకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎలక్షన్ సరళిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. పోలీసు బందోబస్తు , శాంతిభద్రతలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పర్యవేక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పర్యటించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. మండలాల వారీగా నమోదైన ఓటింగ్ వివరాలు బుగ్గారంమండలంలో మొత్తం ఓటర్లు 17,347మంది ఉండగా, 13,496 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.8 శాతం నమోదు అయింది. ధర్మపురి మండలంలో మొత్తం ఓటర్లు 34,638మంది ఉండగా, 25,302 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73.05 శాతం నమోదు అయింది. ఎండపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 22,825 మంది ఉండగా, 19,110 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.72 శాతం నమోదు అయింది. గొల్లపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 39,658 మంది ఉండగా, 32,065 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.85 శాతం నమోదు అయింది. పెగడపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 34,768 మంది ఉండగా27,855 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.12 శాతం నమోదు అయింది. వెల్లటూర్ మండలంలో మొత్తం ఓటర్లు 22,684 మంది ఉండగా, 19,089 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.15 శాతం నమోదు అయింది. రాయపట్నం ,ఇబ్రహీం నగర్, గొల్లపల్లి, బత్కపల్లి, నంచర్ల, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అశోక్ సందర్శించారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 17 (నినాదం):** జిల్లాలో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్,పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత 85 గ్రామ పంచాయతీలకు,636 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 85.66 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల వరకు 22.50 శాతం,11 గంటలకు 57.21 శాతం, 1 గంట వరకు 82.34 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని,వారితో కలిపి మొత్తం పెద్దపల్లి జిల్లాలో మూడవ విడత 85.66 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన పెద్దపల్లి మండలంలో 86.39 శాతం, సుల్తానాబాద్ మండలంలో 86.51 శాతం,ఎలిగేడు మండలంలో 83.73 శాతం,ఓదెల మండలంలో 84.70 శాతం పోలింగ్ నమోదైందని,మొత్తం లక్షా 42 వేల 548 మంది ఓటర్లకు గాను లక్షా 22 వేల 111 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.సీ.పీ గజ్జి కృష్ణ,ఆర్వో లు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన ధర్మారం సర్పంచ్



**ధర్మారం డిసెంబర్ 17 (నినాదం):**
ధర్మారం గ్రామ సర్పంచ్ హోదాలో ద్యాగెటి రాజేశ్వరి (ద్యాగెటి ఉదయ్ ) మొదటి సరిగా ఎస్సీ ఎస్టీ,మైనారిటీ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా ఈరోజు క్యాంపు ఆఫీసులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ ఇస్తున్న సంక్షేమ పథకాలను అందించాలని ప్రజల గుండెల్లో రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని నిలపాలని ఈ సందర్భంగా సర్పంచిని కోరారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ఎలిగేటి మల్లేశం, కాంపెల్లి రాజేశం, తుమ్మల తిరుపతి, సోగాల తిరుపతి,అంజయ్య మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కరేటి వేణు, దేవి లావణ్య,. తిరుపతి,పెరుమాండ్ల ప్రసాద్, సులిగే శేఖర్, ద్యాగెటి అనిల్,జుర్రు మల్లేష్, తుమ్మల మహేష్, ఎం డి. యాదుల్, ఆవుల మహేష్, పెరుమాండ్ల మహేష్, తోడేటి కరుణాకర్, మేడవేణి శ్రీనివాస్,అనవేణి హరీష్, మెహరాజ్, టోనీ, బానోత్ రవి పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బీసీల హవా



**కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం)** జనరల్ సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల్లోను బీసీలు సత్తా చాటి గెలుపొందడం రాజకీయంగా బీసీల ముందడుగుకు శుభ సూచకంమని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి అన్నారు. స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో,ప్రమోషన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా అమలుకు పోరాడాలని ఆయన కోరారు. మూడు విడుతల పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల కంటే రెట్టింపు స్థానాల్లో బీసీలు విజయం సాధించడం,బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యానికి, నిదర్శనం అని చెప్పారు. పంచాయతీ బీసీ రిజర్వేషన్ స్థానాల్లో సర్పంచులుగా,ఉప సర్పంచులుగా,వార్డు సభ్యులు గా అలాగే జనరల్ స్థానాల్లో ధీటుగా నిలబడి విజయాన్ని సాధించిన సర్పంచ్,వార్డ్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బీసీలకు పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని,బలహీనవర్గాలకు బలహీనమైన జీవోలు ఇవ్వడంతో,అట్టి జీవోలు కోర్టుల్లో నిలబడక,కేంద్రం పార్లమెంట్లో ఆమోదించక,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్దంగా షెడ్యూల్ 9 లో చేర్చకపోవడం,రిజర్వేషన్ల అమల్లో జాప్యంతో కేంద్రం నుండి గ్రామాల అభివృద్ధికి రావాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధులు 2024, 25,26 సం నిధులు 3000 కోట్లు మార్చి వరకు రద్దవుతాయని కుంటి సాకు చూపి ,రెండు కోట్లకు పైపడిన బీసీలకు రిజర్వేషన్ల అమలులో గొంతు కోశారని,చివరకు 46 జీవోతో పాత రిజర్వేషన్లు 23 శాతం ఇవ్వకుండా,కేవలం 17 శాతం రిజర్వేషన్లకే పరిమితి చేసి బీసీలకు సర్పంచ్,వార్డ్ సభ్యులకు రిజర్వేషన్లు ప్రకటించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని యాదగిరి తన ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు కేవలం 17 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికి,బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో ,జనరల్ స్థానాల్లో కూడ గెలుపొంది రెట్టింపు స్థానాలను కైవసం చేసుకోవడం బీసీ వర్గానికి గర్వకారణమని అన్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా,శాస్త్రీయంగా 42 శాతం స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సాధించెంత వరకు బీసీ ప్రజాప్రతినిధులు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని,తెలంగాణ రాష్ట్ర సాధన లాగ బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడేలాగా కృషి చేయాలని నూతనంగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాతరాజు యాదగిరి కోరారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వెల్ బేబీ షో



**గోదావరిఖని, నినాదం :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో వెల్ బేబీ షో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ప్రారంభించారు. 1 నుంచి 5 సంవత్సరాల లోపు ఉద్యోగుల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లల వయస్సుకు తగిన బరువు, ఎత్తు, వస్త్రధారణ,బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్, ప్రిన్సెస్‌లను ఎంపిక చేశారు. ఎంపికైన పిల్లలకు ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలో బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎసియంవో అంబిక,వైద్యులు శ్రీనివాస్,మద్దిలేటి, పద్మ ,సేవా సెక్రటరి బీనా సింగ్, సేవా జాయింట్ సెక్రటరీ రజిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, సంక్షేమ అధికారి శ్రీనివాస్, మాట్రీ న్ నిర్మల సేవా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులు డా. ప్రభాకర్‌ను సన్మానించిన పెన్షనర్ ఉద్యోగులు

**సుల్తానాబాద్, డిసెంబర్ 17(నినాదం):**



జాతీయ పెన్షనర్ ఉద్యోగ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పెన్షనర్ భవన్ నందు జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ ,ఆ యుర్వేద వైద్యులు డా ప్రభాకర్ మాట్లాడుతూ, అన్నింటి కన్నా ఆరోగ్యం పట్ల చా లా జాగ్రత్తగా ఉండాలని ,ఈ వయసులో అన్నింటి కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆహారం, నిద్ర ,వ్యాయామం ఈ మూడు నియమాలు సరిగ్గా పాటిస్తే అద్భుతమైన ఆరోగ్యం మీ సొంతమౌతుందని పే ర్కొంటూ, ఆయుర్వేదం పట్ల అవగాహన, ఆరోగ్య సూత్రాలు , ఆరోగ్యం పట్ల పాటించాల్సిన జాగ్రత్త లు వివరించారు. ఈ సందర్భంగా పెన్షనర్ ఉద్యోగు లు డా రావణవేణి ప్రభాకర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మండల ఎస్. టి ఓ ని కూడా ఘనంగా సన్మానించి కృతజ్ఞ తలు తెలియజేశారు. హాజరైన సీనియర్ విశ్రాంత ఉద్యోగులు, ఫ్యామిలీ పెయిన్షనర్ లను కూడా పూలమాల,శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుఅల్లంసత్యనారాయణ ,ఉపాధ్యక్షులు అల్లం భాగ్యలక్ష్మి , జనరల్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల సంరక్షణ చర్యలు విజయవంతం చేయాలి

**- కమిషనర్ అరుణ శ్రీ**



**గోదావరిఖని, డిసెంబర్ 17 (నినాదం):** జల సంచయ్,జల భాగీరథి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూగర్భ జలాల సంరక్షణా చర్యలు విజయవంతం చేయడంలో వార్డు అధికారులు సహకరించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ కోరారు. జల సంచయ్,జల భాగీరథి కార్యక్రమం పై వార్డు అధికారులకు,సహాయకులకు అవగాహన కల్పించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణా నిర్మాణాలు,ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ స్థలాల్లో ఇంకుడు గుంతలు నిర్మించడానికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలని,బోర్ వెల్స్ వద్ద నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. 2026 మార్చి 31లోపు పది వేల ఇంకుడు గుంతలు మొదటగా నిర్మించిన కార్పొరేషన్ కు రూ. 2కోట్ల ప్రోత్సాహక నిధులు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రామగుండం ఈ నిధిని దక్కించుకునేందుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి కొత్తగా నిర్మించిన ఇంకుడు గుంతల వివరాలు సంబందిత పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,ఎ ఇ జమీల్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన డీలర్లు

**ధర్మారం డిసెంబర్ 17 (నినాదం)**



ఈ రోజు ధర్మారం తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా బదిలీ పై వచ్చిన తహసీల్దార్ డి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాల్వతో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు దొరికిన తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధం

**బి.ఆర్.ఎస్ నాయకులు సిద్ధమా.**
**ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నేతలు గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్**



**గోదావరిఖని, డిసెంబర్ 17 (నినాదం):** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రెండేళ్ల పాలనపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేసిన ఛార్జీషీట్‌పై బహిరంగ చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ, రామగుండంలో అభివృద్ధి జరగలేదన్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఓర్వలేని ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలతో ఛార్జీషీట్ పేరిట ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మీడియా ముందు ఉంచిన ఛార్జీషీట్‌పై చర్చకు తాము సిద్ధమని, దమ్ముంటే బి.ఆర్.ఎస్. నాయకులు చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో నిధుల దుర్వినియోగం, కాంట్రాక్టర్ల బిల్లులు ఆగిపోవడం వల్లే పనులు నిలిచాయని, ఆ వైఫల్యాలను ప్రస్తుత ప్రభుత్వంపై మోపడం సరికాదన్నారు. రామగుండంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల వల్ల ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయాలు చూపిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సహకరిస్తూ ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇవ్వాలని, అర్థంలేని ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, బొమ్మక రాజేష్, నాయిని ఓదెలు, కళ్యాణి సింహాచలం, దాసరి విజయ్, దూళికట్ట సతీష్, అల్లి శంకర్, సమ్మెట స్వప్న, నజీమొద్దీన్, మోబిన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**నాణ్యత లోపించకుండా**

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి




**గోదావరిఖని, డిసెంబర్ 17 (నినాదం):** అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులపై కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు,యంత్రాలు,వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని,ప్రారంభించిన పని అంతరాయంలేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షించాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పని ప్రారంభించని,పూర్తి చేయని కాంట్రాక్టర్ లకు నోటీసులు జారీ చేయాలని,శ్రమ,మని,తగిన కారణం లేకుండా జాప్యం జరిగినట్లు గుర్తిస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని విజ్ఞప్తి చేశాడు అన్నారు. ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఎస్.ఇ గురువీర,ఇఇ పివి రామన్,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,డి ఇ,ఎఇ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండలం నూతన సర్పంచులు వీరే



**సుల్తానాబాద్, డిసెంబర్ 17(నినాదం):** సుల్తానాబాద్ మండలంలో మూడో విడత జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో విజయకేతనం ఎ గరవేసి సర్పంచి పదవిని దక్కించుకున్న నూతన సర్పంచులు వీరే.. అల్లీపూర్ గ్రామ సర్పంచ్ గా కో దాటి కిరణ్ ( కాంగ్రెస్ ),భూపతిపూర్ గ్రామ సర్పం చ్‌గా పోచంపల్లిచిన్నయ్య (కాంగ్రెస్)బొంతకుం టపల్లి సర్పంచ్‌గా పోలాడి శ్రీరంగరావు ( కాంగ్రెస్)చిన్నబొంకూర్ గా కవిత బ్రహ్మచారి ( కాంగ్రెస్)చిన్నకల్వల ఎరుకొండ స్రవంతి రమేష్ గెలుపు ( కాంగ్రెస్ ) దేవునిపల్లి సర్పంచ్‌గా అట్ల కుమార్ గెలుపు ( కాంగ్రెస్) దుబ్బపల్లి సర్పంచ్‌గా ఉమ్మెం త శోభ రవీందర్ రెడ్డి ( బిఆర్ఎస్)కదంబపూర్ సర్పంచ్‌గా కర్రె గట్టయ్య గెలుపు ( బిఆర్ఎస్) కందునూరిపల్లి సర్పంచ్‌గా చొప్పరి శైలజ అం జయ్య గెలుపు ( బిఆర్ఎస్) కొదురుపాక సర్పంచ్ గా సట్టు ఉత్తమ గెలుపు ( బిఆర్ఎస్)మంచరామి సర్పంచ్‌గా ఉప్పు లక్ష్మి గెలుపుబిఆర్ఎస్) మి య్యాపూర్ సర్పంచ్ మేకల పోచం యాదవ్ గెలుపు ( కాంగ్రెస్)నారాయణపూర్ సర్పంచ్‌గా గుడుగుల సతీష్ గెలుపు ( బిఆర్ఎస్) నర్స య్యపల్లి సర్పంచ్‌గా జూపల్లి తిరుమల్ రావు గెలుపు ( కాంగ్రెస్ ) గట్టేపల్లి సర్పంచ్‌గా దేవేందర్ ( బిఆర్ఎస్ )కనుకుల సర్పంచ్ గా కర్రె కవిత కుమార్ ( బిఆర్ఎస్ )నీరుకుళ్ల సర్పంచ్ సతీష్ ( కాంగ్రెస్) గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ ( కాంగ్రెస్ ) రేగడిమద్దికుంట బోయిని లావణ్య (బిఆర్ఎస్)సుద్దాల సర్పంచ్‌గా ఓజ్జ సంపత్ ( బిఆర్ఎస్) సాంబయ్యపల్లి సర్పంచ్‌గా గుడి కం దుల భాగ్యలక్ష్మి ( కాంగ్రెస్ ) కాట్నపల్లి సర్పంచ్‌గా ఓగుల పూజ ( కాంగ్రెస్)ఐతరాజ్‌పల్లి సర్పంచ్‌గా దీకొండ భూమేష్ కుమార్ గెలుపు ( బిఆర్ఎస్) గొల్లపల్లి సర్పంచ్‌గా కొత్తూరు స్వరూప ( కాంగ్రెస్ )తొగర్రాయి సర్పంచ్‌గా చిలుక స్రవంతి గెలుపు ( కాంగ్రెస్ )నారాయణరావు సర్పంచ్‌గా రాజిరెడ్డి గెలుపు ( కాంగ్రెస్)రామునిపల్లి సర్పంచ్‌గా స బ్బాని అనసూయ ( కాంగ్రెస్ )లు గెలుపొందారు.

## ఖాన్ సాయిపేట నూతన సర్పంచ్ కు ఘన సన్మానం



**మంథని టౌన్ డిసెంబర్ 17 (నినాదం):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మంథని మండలం ఖాన్ సాయిపేట నూతన సర్పంచిగా ఎన్నికైన మెరుగు సురేష్ ను ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఎలిగేటి నరేష్ ను ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటన్న, వెంకన్న, రొద్ద రాజేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

### శీతాకాల విడిదికి హైదరాబాద్ చేరుకున్న

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





**మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్, డిసెంబర్ 17 (నినాదం):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు హకీంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణరావు ప్రభుత్వ అధికారులు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై బుధవారం సాయంత్రం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో నుంచి దిగిన వెంటనే తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణ రావు, రాష్ట్ర డీజీపీ, జిల్లా కలెక్టర్ మనుచౌదరి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి నిలయానికి బయలుదేరారు. ముందుగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి శాఖమాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణరావు లకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి , సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం




- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 88.84 శాతం పోలింగ్ నమోదు.. 2,16,765 మంది ఓటు హక్కు సద్వినియోగం

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (నినాదం)** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మూడవ విడతలో భాగంగా ఏడు మండలాల పరిధిలో 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 88.84 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 27.45 శాతం, 11 గంటలకు 60. 84 శాతం, 1 గంట వరకు 86.65 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలోమూడవ విడత 88.84 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.మూడవ విడత పోలింగ్ నిర్వహించిన ఏ న్కూర్ మండలంలో 89.50 శాతం, కల్లూరు మండలంలో 90.72 శాతం, పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87. 36 శాతం, సింగరేణి మండలంలో 87.29 శాతం, తల్లాడ మండలం లో 88.14 శాతం, వేంసూర్ మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 2 లక్షల 43 వేల 983 మంది ఓటర్లకు గాను 2 లక్షల 16 వేల 765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని,మొత్తంగా మూడవ విడతలో 88.84 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తల్లాడ మండలం పినపాక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది,టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మెజారిటీ ఓటర్ల నమ్మకం

## కొమ్ము ఫ్యామిలీ విజయం

**గౌరెడ్డిపేట సర్పంచ్‌గా సుజాత.. 448 ఓట్ల మెజారిటీతో గెలుపు**




విజయోత్సవ సంబరాల్లో తనయుడు అభిలాష్

**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబరు17(నినాదం):** తల్లి విజయం కోసం తనయుడు చేసిన కృషి ఫలించింది,బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల శ్రమ జయించింది.వెరసీ మెజారిటీ ఓటర్ల నమ్మకం భారీ మెజారిటీ నిచ్చింది. పంచాయతీ పోరులో భాగంగా బుధవారం జరిగిన చివరి విడత ఎన్నికల్లో జిల్లాలోని గౌరెడ్డిపేట గ్రామ సర్పంచిగా కొమ్ము సుజాత గెలుపొందారు. మొత్తం 1580 ఓట్లు పోలవగా,సుజాతకు 1000 ఓట్లు వచ్చాయి.ప్రత్యర్థి పోసాని శ్రీలత పై 448 ఓట్ల మెజారిటీతో కొమ్ము సుజాత గెలుపొందారు. కాగా ఊరి ప్రగతే లక్ష్యంగా తల్లి విజయం కోసం తనయుడు అభిలాష్ తన శ్రేయోభిలాషులు,బంధుమిత్రులతో కలిసి జరిపిన కృషి అద్భుత మెజారిటీకి దోహదపడింది. మొత్తానికి అందరి సహకారం కొమ్ము ఫ్యామిలీకి ఘనవిజయాన్నందించింది.

### చందానగర్ డివిజన్‌ను

## అస్థవ్యస్తంగా విభజన చేశారు

**కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**

**శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబరు 17 (నినాదం):** చందానగర్ డివిజన్ ను అస్తవస్తంగా విభజన చేశారని చందానగర్ డివిజన్ విభజనపై జిహెచ్ఎంసి కౌన్సిల్ లో మేయర్ కు తెలియజేశారు. బుధవారం కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ జవహర్‌నగర్ నాలాను హద్దుగా తీసుకోని డివిజన్ విభజన చేస్తే పాలన పరంగా అనేక సమస్యలు వస్తాయని అన్నారు. అధికారులు చేసిన విభజన వలన ఒక కాలని రేండు డివిజన్ లలోకి వస్తుందని, దీని వలన ప్రజలకు పరిపాలన ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. చందానగర్ డివిజన్ ప్రజలు కేవలం భౌగోళికంగా కాదు సామాజికంగా, భావోద్వేగపరంగా, సాంస్కృతికంగా ఒకటిగా జీవిస్తున్నారని అన్నారు. జవహర్‌నగర్ నాలాను విభజించకుండా



ముంబాయి జాతీయ రహదారిని సరిహద్దుగా తీసుకుంటే ప్రజలకు స్పష్టత ఉంటుందని అధికారులకు పని సులభమవుతుందని, భవిష్యత్‌లో వివాదాలు ఉండవని కౌన్సిల్ లో అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నల్లగొండకే ఓటరు అండ

**ముత్తారం సర్పంచ్‌గా కుమార్.. భారీ మెజారిటీతో గెలుపు**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబరు 17 (నినాదం):** పంచాయతీ పోరులో ముత్తారం గ్రామ ఓటర్లు యువనేత నల్లగొండ కే పట్టం కట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బుధవారం జరిగిన మూడవ విడుత ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నల్లగొండ కుమార్ 416 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆత్మీయతే తప్ప ఆర్థిక బలంలేని కుమార్ ప్రస్తుత ఖరీదైన ఎన్నికల్లో ఏమేరకు నిలదొక్కుకుంటాడనే సందేహం అందరిలో మెదలాడింది. దానికి భిన్నంగా నాడు ఎంపీటీసీ గా ఆదరించిన గ్రామ ప్రజలే ప్రస్తుతం సర్పంచ్ గా ఆశీర్వదించారు. ఆత్మాభిమానం,ప్రజల



పట్ల నా అనే స్వభావమే తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులపై మక్కువ లేని కుమార్ ను ప్రజలు అక్కున చేర్చుకున్నారు.గతంలో ఎంపీటీసీగా పనిచేసి 15 ఏళ్లు పదవికి దూరంగా ఉన్నా తన కుటుంబంలా భావించే ప్రజల్ని మాత్రం మరువలేదు. నిత్యం వారి వెంటే ఉంటూ వారి కష్టసుఖాల్లో ఆయన పాలుపంచుకున్నారు.ఫలితంగా కుమార్ ను ప్రజలు తమ సొంత మనిషిగా భావించి ఈ ఎన్నికల్లో మరోసారి గెలిపించుకున్నారు.


# వారణాసి సెట్స్‌కు వస్తా

**రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్**

'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు.




'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.



## ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.

NINADAM CINEMA




## బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

**హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి**

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు.

## మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787